

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 14, జూన్ 2026 | 16 పేజీలు




## చీపురు పట్టి ఊడ్చి.... పైపుతో నీళ్లు చల్లి...

## క్లాస్ రూంను శుభ్రపరిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్

## ఈసారి టెన్త్ విద్యార్థులకు మళ్లీ పరీక్ష ఫీజు చెల్లిస్తానని హామీ

## టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటన

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్'స్వచ్ఛ పాఠశాల్ల కార్యకర్తగా మారారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను'స్వచ్ఛ పాఠశాల్ల పేరుతో శుభ్రం చేసే పనికి శ్రీకారం చుట్టారు. తన పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు  నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలంతా కలిసి తమ తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేశారు. సొంతంగా చీపురు తెచ్చుకుని, క్లాత్, మగ్గు, బకెట్ తెచ్చుకుని తరగతి గదులను క్లీన్ చేశారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం శనివారం ఉదయం  సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చారు.

2లో

# మోదీ 12 ఏళ్ల పాలనా స్ఫూర్తితో





## కాంగ్రెస్ ఫస్ట్ హాఫ్

# పూర్తిగా విఫలం

2లో

రైతుబంధును మార్చి రాహుల్ బంధు చేశారు!

కార్యకర్తలే పార్టీకి అసలైన బలం

డిజిటల్ సభ్యత్వ నమోదు ముమ్మరం

సిరిసిల్ల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

సిరిసిల్ల బ్యూరో, వేములవాడ టౌన్, ప్రభాతవార్త : ప్రభాతవార్త : ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఫస్ట్ హాఫ్ పాలన పూర్తిగా విఫలమైందని, సినిమా ఫస్ట్ హాఫ్ డిజాస్టర్ అయితే సెకండ్ హాఫ్ పట్ల ఆశలు ఉండవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన నియోజకవర్గ సమావేశంలో కేటీర్ పాల్గొని డిజిటల్ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వైఫల్యాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుబంధును బలహీనపరిచి రాహుల్ బంధుగా మార్చారని  రాష్ట్రంలో కరెంట్ కోతలు, ఎరువుల తిప్పలు, పంట కొనుగోలు సంక్షోభాలతో కాంగ్రెస్ మళ్లీ పాత రోజులను తెచ్చిందన్నారు.

### ఇందిరమ్మ చీరల పంపిణీలో

## అధికారుల నిర్లక్ష్యం..

కొత్త వివాదానికి తెరలేపిన మున్సిపల్ సిబ్బంది..

పేదలకు పంచే చీరలపై చిన్న చూపా...,?

చెత్త సేకరించే ఆటోలో చీరల తరలింపు పై పలువురు విమర్శలు..

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు..

ఈ ఘటనపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలి..



2లో







# కాంగ్రెస్ ఫస్ట్ హాఫ్ పూర్తిగా విఫలం : కేటీఆర్

### రైతుబంధును మార్చి రాహుల్ బంధు చేశారు!

### కార్యకర్తలే పార్టీకి అసలైన బలం

### డిజిటల్ సభ్యత్వ నమోదు ముమ్మరం

### సిరిసిల్ల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్వజం



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఫస్ట్ హాఫ్ పాలన పూర్తిగా విఫలమైందని, సినిమా ఫస్ట్ హాఫ్ డిజాస్టర్ అయితే సెకండ్ హాఫ్ పట్ల ఆశలు ఉండవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన నియోజకవర్గ సమావేశంలో కేటీర్ పాల్గొని డిజిటల్ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వైఫల్యాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుబంధును బలహీనపరిచి రాహుల్ బంధుగా మార్చారని రాష్ట్రంలో కరెంట్ కోతలు, ఎరువుల తిప్పలు, పంట కొనుగోలు సంక్షోభాలతో కాంగ్రెస్ మళ్లీ పాత రోజులను తెచ్చిందన్నారు. తరుగు పేరుతో రైతులను నిలువునా ముంచుతున్నారని ఇక్కడ ధాన్యం కొనుగోలుకు సంచులు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే, ఢిల్లీలో రాహుల్ గాంధీకి మాత్రం సంచుల సంచుల తెలంగాణ డబ్బులు వెళ్తున్నాయని ఆరోపించారు. రైతుబంధును బలహీనపరిచి రాహుల్ బంధు మొదలుపెట్టారని ధ్వజమెత్తారు .వేములవాడ ఎమ్మెల్యే ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసిచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**పాలు ఇచ్చే బర్రెను వదిలి.. తన్నే దున్నపోతును తెచ్చుకున్నారు! :** హిట్లర్ స్ఫూర్తి అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి డైలాగులు ఎక్కువ.. పని తక్కువని ప్రజలు పాలు ఇచ్చే బర్రెను వదిలి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లుగా కాంగ్రెస్‌ను ఎన్నుకొని ఇప్పుడు బాధపడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆరేనని మళ్లీ కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష. కేసీఆర్ హయాంలో జరిగిన కల్యాణలక్ష్మీ, మెడికల్ కాలేజీలు, గురుకులాలు, కాళేశ్వరం లాంటి అభివృద్ధి పనుల ముందు రేవంత్ రెడ్డి చేసిందేమిటో చెప్పాలి? అని కేటీఆర్ సవాల్ విసిరారు.

### సిరిసిల్ల నా రాజకీయ పునర్జన్మ..

నాకు జన్మనిచ్చింది శోభమ్మ అయితే, రాజకీయంగా పునర్జన్మనిచ్చింది సిరిసిల్ల ప్రజలేనని ఒక్క రూపాయి, ఒక్క చుక్క మద్యం పంచకుండా నన్ను గెలిపించిన సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఉండటం నా గర్వకారణమన్నారు. నా ప్రాణం ఉన్నంతవరకు సిరిసిల్ల అభివృద్ధే నా లక్ష్యమని అధికారం పోయినా లక్షలాది మంది కార్యకర్తలు పార్టీ వెంటే ఉన్నారు, వారే మా అసలైన బలమని అధికారం కోల్పోయినప్పటికీ ఇటీవల సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటడమే ఇందుకు నిదర్శనమని కేటీర్ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, తుల ఉమా, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మోదీ 12 ఏళ్ల పాలనా స్ఫూర్తితో...

### చీపురు పట్టి ఊడ్చి.... పైపుతో నీళ్లు చల్లి...

### క్లాస్ రూంను శుభ్రపరిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### ఈసారి టెన్త్ విద్యార్థులకు మళ్లీ పరీక్ష ఫీజు చెల్లిస్తానని హామీ

### టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటన

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వచ్ఛ పాఠశాల్ల కార్యకర్తగా మారారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాల్ల పేరుతో శుభ్రం చేసే పనికి శ్రీకారం చుట్టారు. తన పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలంతా కలిసి తమ తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేశారు. సొంతంగా చీపురు తెచ్చుకుని, క్లాత్, మగ్గు, బకెట్ తెచ్చుకుని తరగతి గదులను క్లీన్ చేశారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం శనివారం ఉదయం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చారు. స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. పైపు నీళ్లతో తరగతి గదిని క్లీన్ చేశారు. ఆ తరువాత శుభ్రంగా తుడిచారు. విద్యార్థులు కూర్చునే టేబుల్ కింద దుమ్ము ధూలి లేకుండా క్లీన్ చేశారు. తరగతి గదిలోని మూలమూలకు వెళ్లి చీపురు పట్టి ఊడ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ వర్గాలను కలుస్తున్నామని అనేక సభలు, సమ్మేళనాలు నిర్వహిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా స్వచ్ఛ పాఠశాల్ల పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని పాఠశాలలను పరిశుభ్రం చేయాలని నిర్ణయించామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా మన పాఠశాలను మనం శుభ్రం చేసుకుందామని కోరారు. స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని టీచర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొని తమ వంతు బాధ్యతను నెరవేరుస్తున్నారని తెలిపారు. ఏ స్కూల్ ను ఎవరెవరు శుభ్రం చేయాలనే విషయంపై నిన్ననే టిఫిన్ బైఠక్ నిర్వహించామని అందులో భాగంగా ఈరోజు పాఠశాలలను శుభ్రం చేస్తున్నామని దీంతోపాటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ ఎల్లుండి గ్రామాలు, మండలాల వారీగా ర్యాలీలు కూడా నిర్వహించబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నది నా సంకల్పమని అందులో భాగంగానే ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఈసారి కూడా సైకిళ్లు అందించబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. టెన్త్ విద్యార్థులందరికీ నా వేతనం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తానని పాఠశాల అభ్యున్నతి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా. పాఠశాలలో నెలకొన్న సమస్యలపైనా త్వరలోనే సమీక్ష చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, నాయకులు లక్ష్మి నవీన్ యాదవ్, అన్నలు దాసు వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ చీరల పంపిణీలో

# అధికారుల నిర్లక్ష్యం..

### కొత్త వివాదానికి తెరలేపిన మున్సిపల్ సిబ్బంది..

### పేదలకు పంచే చీరలపై ఇంత చిన్న చూపా...,?

### చెత్త సేకరించే ఆటోలో చీరల తరలింపు పై పలువురు విమర్శలు..

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు..

### ఈ ఘటనపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలి..

**జగిత్యాల టౌన్ ప్రభ వార్త..** గత బిఆర్ఎస్ ప్రభుత్వం దసర పండగను పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.. అయితే ప్రభుత్వం మారడంతోనో లేక అధికారుల అలసత్వమేమో, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి ఏదైతేనే మి ఇందిరమ్మ చీరల పంపిణీ ఇప్పుడు జగిత్యాల పట్టణంలో పూర్తిగా అవమానాల పాలైంది.. వివరాల్లోకి వెళితే జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అయితే ఈ పంపిణీ సక్రమంగా సాగడం లేదని ఉదయం వస్తే మధ్యాహ్నమైన అధికారుల తమకు చీరలు అందివ్వడం లేదని పిల్లలు ఇంటి దగ్గర వేచి చూస్తున్నారంటూ ఎండను తట్టుకొని నిలబడుతున్నామని మహిళలు గత రెండు మూడు రోజులుగా పట్టణంలో వాపోతున్నారు.. అయినా స్థానిక ప్రజాప్రతినిధులు ఎవరు కూడా ఈ విషయంపై స్పందించకపోవడం శోచనీయం..? ఇదిలా ఉండగా శనివారం మాత్రం మున్సిపల్ సిబ్బంది ఒక్క అడుగు ముందుకేసారని చెప్పుకోవచ్చు.. చీరల పంపిణీ కార్యక్రమం కోసం మెప్మా కార్యాలయం నుండి చీరలను తరలించడానికి వినియోగించాల్సిన వాహనాలను ప్రతినిత్యం వీధి వీధి తిరుగుతూ చెత్తను సేకరించి వాహనాలలో చీరలను తరలించడం వివాదానికి కేంద్రబిందువైంది.. ఈ సంఘటనపై మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మాకు ఇచ్చే చీరలపై అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు ఇంత చిన్న చూపా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ప్రజాధనంతో కొనుగోలు చేసిన చీరలను ఇలా చెత్త సేకరించే వాహనాల్లో తరలించడం ఏంటని..? ఏదైనా మహిళలకు అందించే గౌరవం అంటూ విమర్శిస్తున్నారు.. ఈ చీరలు పంపిణీ చేయకున్నా పర్వాలేదు కానీ ఇలా ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని అవమానించడం సరికాదంటూ . ఈ ఘటనపై అధికారులు స్పందించి వెంటనే ఎవరిని ఇవ్వాలని పట్టణవాసులు కోరుతున్నారు.. ప్రస్తుతం ఈ అంశం జగిత్యాల పట్టణంలో చర్చకు కేంద్ర బిందువైంది.. ఇకనైనా ఇలాంటివి జరగకుండా అధికారులు మరియు మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.




## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

### బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### వేములవాడ నియోజకవర్గ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించి బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బి.ఆర్. ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వేములవాడ నియోజకవర్గ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ చీకట్లో చిరుదీపంలా కేసీఆర్ పార్టీని ప్రారంభించారని వ్యాఖ్యానించారు.ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో టీడీపీ, టీఆర్ఎస్ మాత్రమే నిలబడి గెలిచాయని పేర్కొన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ అవి లేనప్పుడే తెలుస్తాయని అన్నారు.ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం తరుగుపేర్తు పేరిట రైతులను మోసం చేస్తోందని విమర్శించారు.పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రతి 10 ఏళ్లకు ఒకసారి జనగణన జరగాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నాయని ఆరోపించారు. కార్యకర్తలు దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించాలని సూచించారు హిట్లర్ తనకు స్ఫూర్తి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి నుంచి ప్రజలు ఇంకేం ఆశించలేరని విమర్శించారు.రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండాను ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీలు 100 రోజుల్లో అమలు చేస్తామని, కావాలంటే బాండ్ పేపర్‌పై రాసి ఇస్తామని చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.అయితే అధికారంలోకి వచ్చి చాలా నెలలు గడిచినా ఆ హామీలు అమలు కాలేదని విమర్శిస్తూ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ 15 లక్షల పెళ్లిళ్లు, మెడికల్ కాలేజీలు, గురుకులాలు, కాళేశ్వరం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణకు ఏం చేశారని, రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టారని రైతుబంధును బలహీనపరిచి రాహుల్ బంధు మొదలుపెట్టారని విమర్శించారు.మీనాక్షి నటరాజన్‌కు అవమానం జరిగేలా వ్యవహరించిన వ్యక్తి రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. ఈ నెల 25 తర్వాత వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని సందర్శిస్తానని తెలిపారు.ప్రజల సమస్యలు, ఇబ్బందులు ప్రత్యక్షంగా తెలుసుకుంటానని హామీ ఇచ్చారు. మరో రెండేళ్లలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ జెడ్పి చైర్మన్ తులా ఉమా, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గూడూరి ప్రవీణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డితో పాటు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT JAGTIAL**

G.W.O.P No. 03 OF 2026Between:Arumulla Suresh and two others (children)... Petitioner/PlaintiffANDThe Sub Registrar Jagtial &. To whome soever it may concern... Respondents/DefendantsTo

**R1: The Sub Registrar Jagtial**
**R2: The Municipal Commissioner Jagtial**
**R3: The Tahsildar Jagtial Urban &. To whome soever it may concern**

Whereas the above named petitioners/plaintiff have filed **GWOP** suit against the respondents 1 to 3 &.To whome soever it may concern inspite of sending of notices you are evading to take the same. The case is posted to 15-06-2026 at 10:30 am, for your appearance and counter and defence if any before the Hon'ble court failing which the matter will be decided in your absence.(By Order of the Court)Bhumi Ramana Kumar Advocate for Petitioner/Plaintiff Jagtial

**RAMANA KUMAR BHUMI B.Sc., M.A., LL.B.ADVOCATE H.No. B-85, Dharoor Camp, JAGTIAL-505 455 (T.S.) 99666 15514**

# ప్రజల పోరాటాలకు అక్షరరూపం ఇచ్చిన మునీర్‌కు నివాళి

'ప్రొలిటేరియన్ జర్నలిస్ట్ మునీర్ బాయ్' పుస్తకావిష్కరణ నేడు
కోల్‌బెల్ట్ చరిత్రను కలంతో లిఖించిన ధైర్యవంతుడు
ప్రజా హక్కుల ఉద్యమాల్లో ప్రత్యక్ష సాక్షిగా మునీర్ జీవితం
కార్మికులు, పీడితుల పక్షాన సాగిన నిరంతర పోరాటం
మందమర్రిలో జరిగే ఆవిష్కరణకు ప్రముఖుల హాజరు





**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

ఉత్తర తెలంగాణ కోల్‌బెల్ట్ ప్రాంత సామాజిక, రాజకీయ, కార్మిక ఉద్యమాల చరిత్రలో చెరగని ముద్ర వేసిన సీనియర్ జర్నలిస్ట్ మునీర్ జీవిత ప్రస్థానాన్ని ఆవిష్కరించే 'ప్రొలిటేరియన్ జర్నలిస్ట్ మునీర్ బాయ్' పుస్తకం ఆదివారం మందమర్రిలో ఆవిష్కృతం కానుంది. ఉదయం 10.30 గంటలకు సీఆర్ క్లబ్‌లో నిర్వహించే ఈ కార్యక్రమం ప్రజా ఉద్యమాలు, జర్నలిజం, కార్మిక పోరాటాల చరిత్రను గుర్తుచేసే వేదికగా మారనుంది. గని కార్మిక కుటుంబంలో జన్మించిన మునీర్, చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను దగ్గరగా చూశారు. ప్రజల కష్టాలు, కార్మికుల బాధలు, అణగారిన వర్గాల ఆవేదనలను తన జీవితానుభవంగా మలుచుకున్నారు. ఉద్యమకారుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, ప్రజల సమస్యలకు అక్షరరూపం ఇచ్చే జర్నలిస్టుగా ఎదిగింది. ఉద్యమాల నేపథ్యంలో పోలీసు కేసులు, జైలు జీవితం, వేధింపులను ఎదుర్కొన్నప్పటికీ మునీర్ వెనక్కి తగ్గలేదు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం కృషి చేశారు. కార్మికుల జీవన పరిస్థితులు, కోల్‌బెల్ట్ ప్రాంతంలోని సామాజిక సమస్యలు, అధికార వ్యవస్థలోని లోపాలు, పర్యావరణ విధ్వంసం, పీడిత వర్గాల సమస్యలపై ఆయన రాసిన కథనాలు విశేష చర్చకు దారి తీశాయి. 1980ల నుంచి ఉత్తర తెలంగాణలో చోటుచేసుకున్న అనేక కీలక పరిణామాలకు ప్రత్యక్ష సాక్షిగా నిలిచిన మునీర్, సంఘటనల వెనుక ఉన్న వాస్తవాలను ప్రజల ముందుంచడంలో తనదైన ముద్ర వేశారు. ప్రజల పక్షాన నిలబడి నిర్భయంగా రాసిన ఆయన రచనలు కోల్‌బెల్ట్ ప్రాంత చరిత్రకు విలువైన పత్రాలుగా నిలిచాయి. కాలుష్య ప్రభావంతో క్యాన్సర్ బారినపడి అకాల మరణం చెందిన మునీర్ జీవితం, ఆయన పోరాట స్ఫూర్తి, ప్రజా నిబద్ధత, జర్నలిస్టు విలువలను కొత్త తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని వెలువరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సీనియర్ జర్నలిస్టులు, కార్మిక నాయకులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ప్రజల కోసం కలాన్ని ఆయుధంగా మలిచిన మునీర్‌కు ఈ పుస్తకం చిరస్మరణీయ నివాళిగా నిలవనుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**తిమ్మాపూర్,ప్రభాత వార్త :**



మండలంలోని నుస్తులాపూర్ గ్రామానికి చెందిన గుజెట్టి శ్రీనివాస్ అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన శనివారం ఉదయం గ్రామంలో కూలీ పనికి వెళ్లగా.. పని చేస్తుండగా అస్వస్తకు గురి కావడంతో స్థానికులు ఇంటికి తీసుకెళ్లారు. స్థానిక వైద్యుడు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. శ్రీనివాస్ కి భార్య కూతురు.. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్కు ఇల్లు కూడా లేకపోవడంతో ఆ ఇంటి ఓనర్ కార్యక్రమాలకు ఒప్పుకోక పోవడంతో వారి బంధువుల ఇంటిముందు టెంటు వేసి కార్యక్రమాలు చేస్తున్నారు...ప్రభుత్వం శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరుతున్నారు

## కెల్లేడు పాఠశాలలో మన బడి కార్యక్రమం



**మానకొండూర్, ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల సేవ స్ఫూర్తితో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు మానకొండూర్ మండలం కెల్లేడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మనబడి "మన బాధ్యత" కార్యక్రమం శనివారం నిర్వహించారు. పాఠశాల ఆవరణమంతా ఊడ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడెపు రజితవిజయ్, వార్డ్ సభ్యులు కొలాని తిరుమల శ్రీనివాస్, దాసరి అంజలి చంద్రయ్య, రావుల తిరుపతి, పూసాల సాయి కుమార్, దాసరి చంద్రయ్య, గడ్డం రాజేందర్, మాతంగి సమ్మయ్య, మాతంగి తిరుపతమ్మ, మాతంగి ఓదమ్మ పాల్గొన్నారు.

## మండల కేంద్రానికి సంపూర్ణ మద్దతు

**వరంగల్ సిటి జూన్13 ప్రభాతవార్త**

మామునూరు ను మండల కేంద్రం చేయాలని పలువురు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. 8వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షల సందర్భంగా అధిక సంఖ్యలో ప్రముఖులు దీక్ష శిబిరానికి చేరుకున్నారు. ఖిలా వరంగల్ సొసైటి చైర్మన్ కెడల జనార్దన్, సొసైటి వైస్ చైర్మన్ సోల్తి భూ మాత రామస్వామి, బిజెపి నాయకులు బన్న ప్రభాకర్ లు చేరుకొని మామునూరు ను మండల కేంద్రం చేయడం అనేది మామునూరు ప్రజల యొక్క న్యాయమైన డిమాండ్ అన్నారు.

## రామాలయంలో చోరీ.. ఇద్దరి అరెస్ట్

**సారంగాపూర్ ప్రభాత వార్త :**




సారంగాపూర్ మండల కేంద్రం లో మే నెల 25 వ తేదీ రోజున రామాలయం గుడిలో గల 15 తులాల రెండు వెండి కిరీటాలు దొంగతనం జరిగినది పోలీసుల కథనం ప్రకారం చోరీ జరుగగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సారంగా పూర్ మండల గ్రామానికి చెందిన తునికి గంగా చారి అను వ్యక్తి ని శనివారం అదుపులోకి తీసుకోని విచారించగా విచారణలో భాగంగా అతడు తాను మద్యం తాగుడుకు బానిసై తాగడానికి డబ్బులు లేకపోవడం తో దొంగతనం చేయాలని నిర్వహించుకొని రామాలయం గుడిలో గల వెంకటేశ్వర స్వామి కి సంబందించిన రెండు వెండి కిరిటాలను దొంగతనం చేసినానని ఒప్పుకొని అట్టి రెండు వెండి కిరీటాలను జగిత్యాలలోని కట్టా లక్ష్మణ చారి అను వ్యక్తి వద్ద వాటిని ముక్కలుగా కట్ చేసి జగిత్యాల లోని పుదలే గణేష్ అనునతని వద్ద వాటిని కరిగించి అందులో నుండి 2 తులాల వెండిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో మద్యం తాగి జల్సాలు చేసినాని ఒప్పుకోగా గంగాచారి వద్ద నుండి 13 తులాల వెండిని స్వాధీనం చేసుకొని అతనికి సహాయం చేసి కిరిటాలను కట్ చేసిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకోని అరెస్ట్ చేసినట్లు మండల ఎస్సై గీత తెలిపారు ,ఎస్సై మాట్లాడుతూ దొంగతనం చేసిన లేక వాటిని దొంగతనానికి గురైన వాటిని కొన్న వారి పైన కూడా చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని దేవాలయాల్లో, ప్రార్థన మందిరాల్లో సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా మండల ఎస్.ఐ. పి.గీత తెలిపినారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



**రామగిరి ప్రభాతవార్త** తాటి చెట్టు పై నుండి పడి ఓ గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలం కల్వచర్లలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తాటి సురేష్ అనే గీత కార్మికుడు వృత్తినిర్వహణలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారి కింద పడి తీవ్రగాయాల పాలయ్యాడు. వెంటనే అతనిని పెద్దపల్లి ప్రభుత్వ దవఖానకు తరలించారు. కాగా, నిరుపేద కుటుంబానికి చెందిన సురేష్ ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, గౌడ కులస్థులు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## దుబాయ్ లో గుండెపోటుతో మరణించిన గల్ఫ్ కార్మికుడు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



దుబాయ్ (షార్జా) లో గుండెపోటుతో శుక్రవారం రోజున మరణించిన గల్ఫ్ కార్మికుడు మృతదేహాన్ని స్వగ్రామానికి పంపేందుకు అండగా నిలిచిన గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి. తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండలం వడ్కపూర్ గ్రామానికి చెందిన కన్నం సుమన్ (46) అనే గల్ఫ్ కార్మికుడు జీవనోపాధి కోసం పొట్టచేత పట్టుకొని దుబాయి (షార్జా) వచ్చి బ్రతుకీడుస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా గుండెపోటు రావటంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి అధ్యక్షులు రవి డేవిడ్, సభ్యులు చిలుముల రమేష్, కచ్చు కొమురయ్య మా గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి( జిడబ్ల్యూ పిసి)అధ్యక్షులు గుండెల్లి నరసింహ కి తెలియజేసి బాడీని ఎలాగైనా ఇండియా పంపాలని కోరటంతో స్పందించిన గుండెల్లి నరసింహ కౌన్సిల్ లేట్ జనరల్ ఆఫ్ ఇండియా (దుబాయి), దుబాయి పోలీసు అదికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సహాయ సహకారాలతో బాడిని ఇండియా పంపించటానికోసమయ్యే పార్మలిటిస్, పేపర్ వర్క్ అంత దగ్గరుండి పూర్తి చేసి మృతుడి కంపెనీ యాజమాన్యం, కౌన్సిల్ లేట్ జనరల్ ఆఫ్ ఇండియా (దుబాయి), షార్జా, దుబాయి పోలీసు అదికారుల పూర్తి సహాయ సహకారాలతో ఇండియా పంపించడం జరిగింది. ఇట్టి మృతదేహాన్ని స్వగ్రామానికి పంపేందుకు మాకు సహకరించిన దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి అధ్యక్షులు రవి డేవిడ్, చిలుముల రమేష్, కచ్చు కొమురయ్య కు మా గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి ( జిడబ్ల్యుపిసి)తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అలాగే హైదరాబాద్ ఎయిర్పోర్టు నుండి మృతుడి స్వగ్రామం వరకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కూడ కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి ( జిడబ్ల్యూపిసి) అధ్యక్షులు గుండల్లి నరసింహ, ఉపాధ్యక్షులు శేఖర్ గౌడ్, మహిళ విభాగం ఇంచార్జ్ కోడి దుర్గ, దొనకంటి శ్రీనివాస్, శరత్ గౌడ్, మునిందర్ దీకోండ, కట్ట రాజు, కొత్తపల్లి దశరథం ,పవన్ కుమార్, చొప్పదండి రమేష్, ప్రశాంత్ సభ్యులు భాగస్వాములు అయ్యారు.

## 56 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక నిల్వలు సీజ్

–ఇసుక ట్రాక్టర్ లోడర్ పట్టివేత

**వీణవంక, ప్రభాతవార్త:** వీణవంక మండలములోని కొండ పాక గ్రామములో శనివారం ఎస్సై ఆవుల తిరుపతి గస్తీ కి వెళ్లగా గ్రామ పంచాయితీ వాడ, పద్మశాలి వాడల్లో సుమారు అక్రమ 56 ఇసుక ట్రిప్పులు నిల్వలు కనిపించడంతో ఆ నిల్వలను సీజ్ చేసి ,స్థానికి తహసీల్దారు రాజమల్లుకు వెలంకై సిఫారసు చేశారు. ఇదిలా ఉండగా అదే గ్రామ మానే రు వాగులో అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుకను లోడ్ ను చేస్తుండగా ట్రాక్టర్ తో లోడర్ ను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR MEDCHAL-MALKAJGIRI DIST AT: MEDCHAL.**
**ABR.CF NO: 352 OF 2025**

Between :
**M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.**
KKPM03K-28, KPHB CAO BRANCH.
**...DISPUTANT**
AND
**Mrs. J. SWARNA LATHA & Others**
**....OPPONENTS**

To,
1. **Mrs.Swarna Latha Jannu,** W/O. Devender, Aged About: 49 Years, Occ: Secondary Grade Teacher Emp No.2025429 Education Department Secretariat Department Govt Of Telangana Sgt Mpps Rapally Mdi Gollapally Jagtial, Telangana .R/O: H No. 7-7-149 Mahalaxminagar, Jagtialjagtial, Telangana, India, 505327.
2. **Mrs. Cheripeli Hemalatha,** D/O. Devanandam, Aged About :51 Years, Occ: Junior Assistant Cum Store Keeperc Cum Typeist Dist Welfare Officer Emp No. 1506586 Dept For Women, Chiledren, Disabled And Senior Citizens, Secretariat Department Govt Of Telangana Hanmakonda .R/O: H No.1-8-134, Balasamudram, Hanmakonda Warangal (RURAL), Telangana, India, 506001.
3. **Ms.Ramilla Paran Jyothi,** S/O. Benjamin, Aged About :46 Years, Occ: Conductor 2emp No. 322495 Tsrtc Jagityal Department Govt Of Telanaga Jagityal R/O: H No. 7-3-140, Mission Compound, Jagtial, Telangana, India, 505531.
4. **Mr. Muduganti Madhu,** S/O. Mukundareddy, Aged About :45 Years, Occ: Business Rajanna Enterprises Karimnagar Telangana.R/O: H No. 2-41, Ramadugu, Gopalrao Peta Karimnagar, Telangana, India, 505531.
5. **Mr.Srinivas Acha,** S/O. Mallaiah, Aged About :46 Years, Occ: Private Employe Jagtial Karimnagar Telangana.R/O: H No. 2-61, Mudimanikyam, Chigurumamidi Karimnagar, Telangana, India, 505481.
6. **Mr.Budarapu Chandrasheakar,** S/O. Eshwar, Aged About :34 Years, Occ: Private Employee Jagityal 2. R/O: Kch Jagtial -2 Branch, Jagtial, Telangana, India, 502313.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of **Rs.94,220/-** You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **07-07-2026 the at 01.00 P.M** filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//

**J. SRINIVAS REDDY,**
**Advocate,**
Hyderabad.

## మనబడి మన బాధ్యత

మేడిపల్లి ::ప్రభాత వార్త



మండలంలోని మాచాపూర్ లో మనబడి మన బాధ్యత లో భాగంగా యుపిఎస్ పాఠశాలలో స్వచ్ఛ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు బోయిని రఘు పెద్దిరాజం శంకర్ రాజేందర్ లక్ష్మీ ౖరాజం, నర్సయ్య, రాజారెడ్డి, శంకర్,బబ్లు అనుదీప్, నర్సయ్య, మహేష్, రాజేశం, రాకేష్ మనోజ్ అభి రస్వంత్ లు పాల్గొన్నారు.

## సామూహిక లలితా సహస్ర నామ పారాయణం



కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త

అధిక మాసం ( పురుషోత్తమ మాసం ) పురస్కరించుకొని దుర్గ దేవాలయం లో సామూహిక లలితాసహస్ర నామ పారాయణం మరియు అమ్మవారికి అధిక వాయిన మహోత్సవం దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శీలం జయలక్షి ౖ,గుర్రాల భారతి,గురుడు శ్రీవాణి,దగ్గుల పరమేశ్వరి,కొత్త శోభ,చింతకింది హారిక,గుడ్ల మాదవి,గుడ్ల సునీత,పిల్లమారి పద్మ,గంటేడి కవిత,కర్తను రమ్య,సునీత,కటుకం ఉమారాణి,మరియు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అభ్యాస్ ప్రైమరీ స్కూల్ ప్రారంభం

కోరుట్ల, ప్రభాత వార్త



పట్టణంలోని బాలాజీ రోడ్డు రాంనగర్ లో శ్రీరాముల ప్రవీణ్ అభ్యాస్ ప్రైమరీ స్కూలును మాజీ కౌన్సిలర్ బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ వార్త స్టాఫ్ రిపోర్టర్ రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో శోభ ఉపాధ్యాయురాలు శోభ మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి గాయాలు

మల్యాల/ ప్రభాతవార్త



కొండగట్టు ఘాట్ రోడ్డు పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది, నిర్మల్ జిల్లా కమల్ కోటి గ్రామానికి చెందిన సాయవ్వ (50) రాజన్నలు కొండగట్టులో దర్శనం చేసుకుని తిరిగి బైక్ పై వెళుతుండగా ఘాట్ రోడ్డు మార్గంలో సాయవ్వ బైక్ నుండి జారి పడినట్లు తెలిసింది, ఈ సంఘటనలో ఆమె తలకు తీవ్రంగా గాయపడింది, మల్యాల 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటన చేరుకొని వృద్ధురాలని జగిత్యాల ఆసుపత్రికి తరలించారు,

## ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

### తృటిలోతప్పిన పెను ప్రమాదం

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల క్రాస్ రోడ్ వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదం లోట్రాక్టర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడగా, తృటిలో పెను ప్రమాదం తప్పింది, వివరాలు ఇలా ఉన్నాయి, రాజారాం గ్రామానికి చెందిన భీమ్ అనే ట్రాక్టర్ డ్రైవర్ రాజారాం నుంచి మల్యాల వైపు వస్తుండగా, ట్రాక్టర్ ముందు భాగంలోని బంపర్ విరిగిపోవడంతో వాహనంపై నియంత్రణ కోల్పోయినట్లు సమాచారం. ఈ క్రమంలో డ్రైవర్ భీమ్ ట్రాక్టర్ నుంచి జారిపడి చక్రాల కింద పడగా తీవ్ర గాయాలపాలయ్యాడు. అదుపుతప్పిన ట్రాక్టర్ రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొని ఆగిపోయింది. ఈ సంఘటన జరిగిన వెంటనే స్థానికులు స్పందించి డ్రైవర్‌ను బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అయితే ప్రమాదం సమయంలో రోడ్డు మార్గంలో వచ్చే వాహనదారులకు ఇతరులకు ప్రమాదానికి గురి కాక కాకపోవడం, ప్రాణనష్టం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొండగట్టులో అంజన్న భక్తుల రద్దీ

మల్యాల/ ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది, రెండవ శనివారం ఆదివారం కలిసి రావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కొండపైన ఆలయంలో రద్దీ పెరిగింది, తెల్లవారుజాము నుండే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ స్వామివారి దర్శించుకునేందుకు క్యూ లైన్ లో నిలబడ్డారు, శ్రీ స్వామివారి దర్శనం అనంతరం బేతాళ స్వామి వారిని కూడా దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయానికి సుమారు 20 వేలకు పైగా భక్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు,

## బిజెపి ఆధ్వర్యంలో పోతారం ప్రభుత్వ పాఠశాల శుభ్రత

మల్యాల/ ప్రభాతవార్త

ప్రధాని మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపుమేరకు మల్యాల మండలం పోతారంలో శనివారం స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపిటిసి కొల్లూరి గంగాధర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో గదులను నీటితో శుద్ధి చేసి పరిసరాలను కూడా శుభ్రం చేశారు, కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఆరే రాజన్న గౌడ్ అట్ల భాగ్యలక్షి ౖ ముత్యాల అనూష తాళ్ల రంజిత్, ప్రతాపరెడ్డి ,మనోహర్ నరసయ్య, వీరస్వామి, మోహన్, శ్రీనివాస్, గంగాధర్, ముత్యాల ఆదిరెడ్డి పాల్గొన్నారు



# కోరుట్ల వార్త

## మన్నెగూడెం వెటర్నరీ ఆసుపత్రికి అదనపు బాధ్యతలు స్వీకరించిన డా. రాజేందర్ రెడ్డి

భీమారం, ప్రభాతవార్త:



ఉద్యోగుల బదిలీల నేపథ్యంలో భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామ వెటర్నరీ ఆసుపత్రిలో గత ఎనిమిది సంవత్సరాలుగా పశువైద్య అధికారిగా సేవలందించిన డా. వెన్నెల బదిలీపై సిద్ధిపేట జిల్లాకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శనివారం మన్నెగూడెం వెటర్నరీ ఆసుపత్రికి మేడిపల్లి పశువైద్య అధికారిగా విధులు నిర్వహిస్తున్న డా. బద్దం రాజేందర్ రెడ్డికి అదనపు బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు డా. వెన్నెల అందించిన సేవలను కొనియాడుతూ ఆమెను ఘనంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డా. రాజేందర్ రెడ్డి కూడా పశుసంవర్ధక రంగ అభివృద్ధికి, పాడి రైతులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు ఉమారాణిదేవయ్య, హరీష్ రెడ్డి, మనోజ్ రెడ్డి, భీమారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గంగారెడ్డి, నరేష్, సుదవేణి గంగాధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మనబడి - మన బాధ్యత

### భీమారం మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం

భీమారం, ప్రభాతవార్త:

ంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు భీమారం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "మనబడి - మన బాధ్యత" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల నాయకుడు నాగం శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా రాగోజీపేట, వెంకట్రావుపేట, మోత్కరావుపేట, గోవిందారం, దేశాయిపేట, రాజలింగంపేట, మన్నెగూడెం, ఈదుల లింగంపేట, రంగాపూర్ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాఠశాల ఆవరణలు, తరగతి గదులను ఊడ్చి, కడిగి పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులకు పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ కోసం సమాజం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కారండ్ల మధుకర్, పార్లమెంట్ కోకన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో సమ్మె సైరన్

**జూన్ 22 నుంచి బొగ్గు బంద్..?**

**కార్మిక సంఘాల హెచ్చరికలతో యాజమాన్యంలో కలవరం**

**విద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలపై ప్రభావం పడే అవకాశం**

గోదావరిఖని, ప్రభాతవార్త:




తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు, విద్యుత్ రంగానికి వెన్నెముకగా నిలిచిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లో సమ్మె మేఘాలు కమ్ముకుంటున్నాయి. కార్మికులు, అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైందని ఆరోపిస్తూ ప్రధాన కార్మిక సంఘాలు జూన్ 22వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే సమ్మె నోటీసులు అందజేయడంతో సింగరేణి వర్గాల్లో ఆందోళన నెలకొంది.

### బకాయిలే ప్రధాన అజెండా

తెలంగాణ ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిల విడుదల, అధికారులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌పీ చెల్లింపులు, ఉద్యోగుల సంక్షేమ అంశాల పరిష్కారం ప్రధాన డిమాండ్లుగా కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు మందగిస్తున్నాయని నాయకులు ఆరోపిస్తున్నారు.

### ప్రైవేటీకరణ భయాలు

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కమర్షియల్ కోల్ బ్లాకుల వేలంపాట విధానం సింగరేణి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణలోని కొత్త బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రైవేటు సంస్థలకు అవకాశం ఇవ్వవద్దని డిమాండ్ చేస్తున్నాయి. ఈ అంశమే కార్మికుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతోందని సంఘాల నాయకులు చెబుతున్నారు.

### అపరిష్కృత సమస్యలపై అసంతృప్తి

కారుణ్య నియామకాలు, మారుపేర్ల వివాదాలు, మెడికల్ అన్‌ఫిట్ కేసుల పరిష్కారం వంటి అంశాలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇటీవల కొందరికి కారుణ్య నియామకాలు కల్పించినప్పటికీ, వేలాది కుటుంబాల సమస్యలు ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని పేర్కొంటున్నాయి.

### అధికారులూ అసంతృప్తిలోనే.

కేవలం కార్మికులే కాకుండా అధికారుల్లోనూ అసంతృప్తి వ్యక్తమవుతోంది. బదిలీలు, పదోన్నతులు, పీఆర్‌పీ చెల్లింపుల విషయంలో యాజమాన్యం స్పష్టత ఇవ్వకపోవడంతో అధికారుల సంఘాలు కూడా ఆందోళన బాట పట్టే సంకేతాలు కనిపిస్తున్నాయి

### నిలిచిపోతే బొగ్గు ఉత్పత్తి.

సింగరేణిలో రోజుకు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. సమ్మె కారణంగా గనుల్లో పనులు నిలిచిపోతే బొగ్గు ఉత్పత్తి తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు జరిగే బొగ్గు సరఫరాపైనా ప్రభావం పడనుంది. సంస్థకు కోట్ల రూపాయల ఆదాయ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### విద్యుత్ రంగంపై ప్రభావం

సింగరేణి బొగ్గుపైనే రాష్ట్రంలోని ప్రధాన థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఆధారపడి ఉన్నాయి. సమ్మె దీర్ఘకాలం కొనసాగితే విద్యుత్ ఉత్పత్తిలో అంతరాయం ఏర్పడి పరిశ్రమలు, వ్యవసాయం, గృహ వినియోగంపై ప్రభావం చూపే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### రాజకీయ రంగు పులుముకున్న వివాదం

సింగరేణి సమ్మె అంశం రాజకీయంగా కూడా వేడెక్కుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. సంస్థ ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ వైఖరిపై రాజకీయ పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

### చర్చలతోనే పరిష్కారం

సమ్మెను నివారించాలంటే ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరపాల్సిన అవసరం ఉందని కార్మిక వర్గాలు భావిస్తున్నాయి. పెండింగ్ సమస్యలపై స్పష్టమైన హామీలు లభిస్తేనే సమ్మె విరమించే అవకాశం కనిపిస్తోంది. లేకపోతే జూన్ 22 తర్వాత సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయే పరిస్థితి ఏర్పడవచ్చని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి.సింగరేణిలో సమ్మె హెచ్చరికలు ఇప్పుడు తెలంగాణ పారిశ్రామిక, విద్యుత్ రంగాల భవిష్యత్తుపై ప్రశ్నార్థకంగా మారాయి. చర్చల ద్వారానే ఈ సంక్షోభానికి పరిష్కారం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మెగాస్టార్ పిలుపుమేరకు రక్తదానాన్ని ప్రారంభించిన యువకుడు

**రక్తదానం చేయడంలో రికార్డు నెలకొల్పాడు..**

**ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా**

**ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టవచ్చు..**

**ప్రాణం పోయడం వంటే ఒక కుటుంబాన్ని ఆదుకున్నట్టే..**

**52 సార్లు రక్తదానం చేసిన వీరప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




మెగాస్టార్ చిరంజీవి వీర అభిమాని ఆయన పిలుపు మేరకు ఆపదలో ఉన్నవారికి, ప్రమాదంలో గాయపడ్డ వారికి అత్యవసర రక్తదానం చేసి ప్రాణాలు నిలుపుతున్న మఠం వరప్రసాద్ ను పలువురు అభినందిస్తున్నారు.జగిత్యాల పట్టణానికి చెందిన మఠం వీరప్రసాద్ ప్రైవేటు ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.. ఇది ఒక వైపు..అయితే ఆయన తన బాల్యం నుండి మెగాస్టార్ చిరంజీవి అభిమాని. చిరంజీవి "రక్తదానం చేయండి... ఒక నిండు ప్రాణాన్ని కాపాడండి"అని ఇచ్చిన పిలుపుకు చాలామంది ఆయన అభిమానులు స్పందించారు.. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కూడా ఏర్పడింది.. ఆయన జన్మదినం మరియు ఇతరత్రా ముఖ్య రోజులలో ఆయన అభిమానులు ఎంతోమంది రక్త దానం చేస్తారు..అలా ఒక్కసారి లేదా రెండుసార్లు రక్తదానం చేసే వారిని మనం చూసుంటాం..కానీ మఠం వీరప్రసాద్ ఇప్పటికీ దాదాపుగా 52 సార్లు రక్తదానం చేశారు.. ఈయన సేవ నిరతిని గుర్తించిన అప్పటి జగిత్యాల జిల్లా కలెక్టర్ గంగులోతు రవి మరియు స్థానిక శాసనసభ్యులు సంజయ్ కుమార్ ఆయనను సన్మానించారు.. అంతేకాకుండా ఎన్నో సందర్భాలలో ప్రశంసాలు అందుకున్నారు.. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే రక్తదానం చేయడంలో జగిత్యాల లోనే ఆయన అత్యధిక సాలు రక్తదానం చేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు.. రక్తదానం చేయాలి ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలి అని మెగాస్టార్ చిరంజీవి ఆరోజు పిలుపునివ్వడం వలన ఒక అభిమానిగా దానిని కొనసాగిస్తున్నాను.. కానీ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడడం తో వారి కుటుంబీకుల కళ్ళలో సంతోషాన్ని వారి దీవెనలను చూస్తూ ఎన్ని కోట్లు సంపాదించిన లభించని ఆనందాన్ని ఆ క్షణం నేను ఆస్వాదిస్తాను.. నేను చేయడం కాదు . ఇప్పటివరకు చాలామందితో ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయించాను. రక్తదానం అనేది ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది ఆ ప్రాణం విలువ ఆ కుటుంబాన్ని రోడ్డున పడకుండా కాపాడుతుంది.. మనం చాలా సందర్భాలలో చూస్తూ ఉంటాం రక్తం లభించక మరణించారని అలాంటి పరిస్థితి ఎవరికి రావద్దు.. ఇప్పుడే కాదు ఎప్పుడైనా రక్తం అవసరం ఉంటే నన్ను సంప్రదించవచ్చు.. ఏ గ్రూప్ బ్లడ్ కావాలన్నా సమకూర్చేందుకు అహర్నిశలు నేను సిద్ధంగా ఉంటాను అని ఎంతో సంతోషంగా వీరప్రసాద్ మనతో తన అనుభవాలని పంచుకున్నారు..నిజంగానే సమాజంలో చాలామంది రక్తదానం విషయంలో వీరప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేయాలని ఎందరికో ప్రాణదానాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా మనం కోరుకుందాం..


GOVERNMENT OF TELANGANA
HEALTH, MEDICAL & FAMILY WELFARE DEPARTMENT
JAGTIAL DISTRICT

CERTIFICATE OF APPRECIATION

This is to certify that Smt. / Sri. M. VEERA PRASAD

at GOVT. GENERAL HOSPITAL, JAGTIAL. on 17th August 2022

on the occasion of

75 YEARS OF INDEPENDENCE

COLLECTOR & DISTRICT MAGISTRA

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన కెక్కర్ల రాజయ్య ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను అలాగే చందనాపూర్ గ్రామానికి చెందిన పొన్నం సారయ్య గౌడ్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం మంథని బ్లాక్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, ఎల్లె రామ్మూర్తి, తులసీరామ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మాజీ సర్పంచులు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు, బేగంపేట్ ఉప సర్పంచ్ సందేల రేణుక కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు కల్వల శంకర్, వార్డ్ సభ్యులు మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు పూర్తి

-కేంద్రం సిబ్బందికి సన్మానం



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** వడ్ల కొనుగోలు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని సర్పంచ్ జిన్నా అనుష తెలిపారు. శనివారం కోనరావుపేట మండలం పల్లిముక్త గ్రామంలో సింగిల్బండ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం లో కొనుగోలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్రం సిబ్బందికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు పూర్తి చేశామని, రానున్న రోజుల్లో కూడా రైతులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ కుమార్, ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ , వార్డు సభ్యులు మొకెనపెల్లి బాలరాజు, ఛిద్రవేణి నరేష్, వడ్ల సెంటర్ ఇన్‌చార్జిలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు ధర్నాను విజవంతం చేయండి

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీలో పీడీఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేసుకొని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 15న ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను విజవంతం చేయాలని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతు రేవంత్‌రెడ్డి ప్రభుత్వ అధికారంలోకి రావడానికి రాష్ట్రంలోని మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభిస్తామని చెప్పిపాఠశాలలో ఉన్నటువంటి టీచర్స్ కొరుతా వాష్రూమ్స్ సరైన బిల్డింగ్స్ కనీస సమస్యలను ఏమాత్రం మెరుగుపరచకుండా విద్యార్థులు పాఠశాలకు రావడం లేదనే నెపంతో ఇప్పుడు 4వేలపాఠశాలలకు కుదిపేస్తాం అని చెప్పడం పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టి వేయడం రాష్ట్రంలో తీవ్రమైన ఆందోళన విషయం అన్నారు.. ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మార్చి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలను పెంచి పోషించుకుంటూ విద్య అందాలంటే డబ్బుఅనేది ఒక అర్హత డబ్బున్నవారికి విద్యా వస్తుంది అనే సూత్రాన్ని ప్రభుత్వాలు చెబుతున్నట్టుందన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి ధనిక పేద అనే వివక్షత లేకుండా ప్రతీవిద్యార్థికి ఉచితవిద్య అందించాలని, పుట్టగొడుగుల్లా పుట్టుకస్తున్నటువంటి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలను రేవంత్ సర్కార్ నియంత్రించాలని లేకపోతే పెద్దఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. మోహన్, రమణ, బన్నీ, ఫర్హాన్, సంపత్, రాజేష్, రాంబాబు, వెంకటేష్ పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ కిట్ అందజేసిన కౌన్సిలర్ అజయ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ 13వ వార్డు కౌన్సిలర్ అజయ్ గుడికందుల యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. శనివారం 13వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే మంచి భవిష్యత్తు సాధించవచ్చని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు మాట్లాడుతూ చదువుల్లోనూ, క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచే యువతకు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారపు రాంబాబు, సాయిరెడ్డి, ఎండోమెంట్ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి, కౌన్సిలర్ పందిరి రమేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకై అనునిత్యం పాటుపడతా

రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు.



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రజా సేవకై అనునిత్యం పాటు పడతానని,ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు చేతుల మీదుగా మూడు మండలాలకు చెందిన 47 మంది లబ్ధిదారులకు రూ. 17లక్షల 77వేలు విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల పట్టణంలో పెద్దమ్మ ఆలయ అభివృద్ధి కొరకు, ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలో గంగపుత్ర సంఘం, గ్రామంలో స్మశాన వాటిక దగ్గర 2 బోర్లను ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నిధులు మంజూరు చేసి,ప్రొసిడింగ్ పత్రాలను అందచేశారు.ఈసందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అత్యధికంగా మంజూరు అవుతున్నాయని,అత్యవసర పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా కొంతమేర సహాయపడుతున్నదనే ఉద్దేశంతో అత్యధికంగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మెట్పల్లి,కోరుట్ల పరిసర మండలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అత్యధిక చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈకార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసొద్దీన్,ఎలాల జలపతి రెడ్డి,గంగాధర్,జెట్టి లక్ష్మణ్, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రేగట్టే

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జూన్ 13** మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన బండ కమలమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్ట మల్లికార్జున్‌రెడ్డి. శనివారం మాజీ సర్పంచ్ మాల్గా బాలకృష్ణతో కలిసి వారి నివాసంలో దశదినకర్మ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులర్పించిన వారిలో గడుసు శశిధర్ రెడ్డి ,చాపల శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## వేముల గంగ చిన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎండీఓ వేముల గంగ చిన్నయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను బీజేపీ సీనియర్ నాయకులు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేముల గంగ చిన్నయ్య నివాసానికి వెళ్లిన బీజేపీ సీనియర్ నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, గడ్డం రాజారెడ్డి, కొండ్లెపు శ్రీనివాస్, వేముల రవి, వేముల కృష్ణ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. చిన్నయ్య సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జగ్గాసాగర్ శ్రీ కొండ స్వామి దేవస్థానం చైర్మన్ తిరుపతి రెడ్డి, జగ్గాసాగర్ గ్రామ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్, మాస రాజేందర్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## జువ్వాడిని సన్మానించిన తిమ్మాపూర్ వాసులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావును ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామస్తులు సన్మానించారు. నర్సింగరావు తిమ్మాపూర్ గ్రామానికి స్మశాన వాటిక వద్ద, గంగాపుత్ర సంఘం భవనం వద్ద నీటి వసతుల కోసం రెండు రిగులు మంజూరు చేయించాడు. ఈ సందర్భంగా ఆయనను మెట్పల్లి లోని జువ్వాడి భవనంలో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస శ్రావణ్, చిట్యాల భూమారెడ్డి, చిట్యాల రాజేందర్, మల్లేష్, సాగర్, మురళి, రాకేష్, సురేందర్ తదితరులు ఉన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ సీటు విజేత మనస్వినికి ఘన సన్మానం

మల్లాపూర్ ప్రభాతవార్త

మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన బద్దం మనస్విని బాసరలో త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించి సింగిల్ విండో చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజునఘన సన్మానం చేశారు. అనంతరం మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతం నుండి వెళ్లి మల్లాపూర్ మోడల్ స్కూల్లో అత్యధిక మార్కులు సాధించి బాసర త్రిబుల్ ఐటీ లో సీటు రావడం చాలా సంతోషాన్ని స్తుందని మా గ్రామానికి ప్రత్యేకమైన పేరు తెచ్చిందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసిన వారికి మాత్రమే ఇలాంటి అవకాశాలు వస్తుంటాయని భవిష్యత్తులో మనశ్విని పట్టుదలతో చదివి ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే విద్యార్థు లందరూ మనశ్విని నీ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు, కొత్తపల్లి రాజేందర్, గడ్డం లింగారెడ్డి ,అంజిరెడ్డి, అందే సత్యనారాయణ, వినోద్, దురిశెట్టి రాజేశం, సాయికుమార్, శ్రీధర్ గౌడ్, లక్ష్మారెడ్డి ,హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## కుల సంఘాల బలోపేతానికి కృషి

రాష్ట్ర వెలుమ కార్పోరేషన్ చైర్మన్,
కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కుల సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవన్ లో మెటుపల్లి గంగపుత్ర సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణనికి మూడు లక్షల రూపాయల ప్రోసీడింగ్ కాపీ ని మత్స్య పారి శ్రామిక సహకార సంఘ అధ్యక్షులు, సభ్యులకు శనివారం అందచేశారు. ఈసంద ర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల, అన్ని వర్గాల కోసం,అందరికీ కమ్యూనిటీ హాల్ ల కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికి అందేలా చూస్తానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,వైస్ చైర్మన్ ఓంకారి నవీన్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పరె శంకర్,కుడుముల సాయన్న, ఆర్మూర్ గంగన్న, మగ్గిడి సురేష్,మాన్కల గంగాధర్,పర్మి నరసయ్య, దీటి దీపక్,మాన్కాల పోచయ్య,పారుపల్లి కిషన్, ఆర్మూర్ రాజేష్, పారుపల్లి గంగాధర్,గంగపుత్ర సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నేర్చుకోవడంలో గ్రామీణ విద్యార్థులు ముందుండాలి

**నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు**



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, భవిష్యత్తులో టెక్ స్కిల్స్ కలిగిన వారికే విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు అన్నారు. మెట్‌పల్లిలోని ఐక్యూ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నిర్వహించిన విద్యార్థుల సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐక్యూ సీఈఓ యాసిన్, ఎండీ మహ్మద్ బిస్మిల్లా ఆధ్వర్యంలో మూడు జిల్లాలకు చెందిన గ్రామీణ విద్యార్థులకు రెండు నెలలపాటు టెక్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ అనంతరం అందించిన సర్టిఫికెట్లు విద్యార్థుల భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్, డిజిటల్ మీడియా వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా వ్యక్తిగత అభివృద్ధికి, సమాజంలో గుర్తింపు పొందేందుకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కొత్త విషయాలు, కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడంలో ఎలాంటి రాజీ పడొద్దని విద్యార్థులకు సూచించిన డాక్టర్ రఘు, నైపుణ్యాలు కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు, జాబ్ ప్లేస్‌మెంట్ల విషయంలో తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, శిక్షకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నష్టపోయిన బాధితులకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ప్రకృతి వైపరీత్యాల మూలంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి గంభీరావుపేట మండలంలో గాలివాన బీభత్సానికి కూలిన ఇండ్లు, కొట్టుకుపోయిన ఇంటి పైకప్పులను పరిశీలించారు. గూడు, సామాగ్రి కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి మనో ధైర్యం కల్పించారు. మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన కొత్త చంద్రం ఇంటిని, గిరిజన తండా, మల్లారెడ్డిపేటలో గాలివాన బీభత్సానికి కూలిన ఇండ్లను పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులు మనోధైర్యం కోల్పోకూడదని ప్రభుత్వము వారికి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ప్రాణ నష్టము జరగకపోవడం



మంచిదైందన్నారు. బాధితులకు ఇబ్బంది ఉంటుంది కానీ, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. జరిగిన నష్ట తీవ్రత జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమగ్ర నష్టపరిహార నివేదికతో సహాయం అందించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు, ఆర్ ఐ సత్యం, నాయకులు గంగి స్వామి, మెడ భాస్కర్, ఎలక రాజు, అంజిరెడ్డి, బాలయ్య, నాంపల్లి, వేషాల వెంకటి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ డైరెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ గా నియమితులైన రాహుల్ దేవరాజ్ ను సీపీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హరికృష్ణా రెడ్డితో పాటు రహీంఖాన్ పేట మాజీ సర్పంచ్ కముటం రాములు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నిమ్స్ లో కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలములోని గాలిపెల్లి గ్రామానికి చెందిన కరీంనగర్ పార్లమెంట్ తొలి ఎంపీ బద్దం ఎల్లారెడ్డి మనుమడైన డాక్టర్ రాహుల్ దేవరాజు యురాలజి హెచ్ఓడి గా కొనసాగుతున్నారు. నిమ్స్ 19 వ డైరెక్టర్ గా నియామకం కావడం చాలా సంతోషంగా ఉందని నాయకులు అన్నారు.

## పాఠశాల స్వచ్ఛతలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



కేంద్రం హోం శాఖ సాయ మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు మండలములోని ఆయా గ్రామాలలో బీజేపీ నాయకులు ప్రభుత్వ పాఠశాలల స్వచ్ఛ కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో చెత్తను తొలగించి, నీటితో గదులను శుభ్రం చేశారు. సోమవారం నుండి పాఠశాలల పునః ఆరంభం దృష్ట్యా కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి రాజు, అధ్యక్షుడు అనిల్, నాయకులు బత్తిని స్వామి గౌడ్, తిప్పారపు శ్రావణ్, మ్యాకల మల్లేశం, పున్ని సంపత్, లంకోజ్ చంద్రం, బాలరాజు, మామిడి హరీష్, ఎ ర్శరాం, ప్రశాంత్, నాగరాజు, అనిల్, శేఖర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని దాచారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో పాఠశాలకు బోరు మంజూరి చేయగా, శనివారం బోరు వేసి మోటారు బిగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక నాగరాజు, శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ పాఠశాల మన బాధ్యత

**ముస్తాబాద్ ప్రభాతవార్త:**



ముస్తాబాద్ మండల కేంద్రములో నరేంద్రమోడీ 12 సంవత్సరాల పాలన ను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండిసంజయ్ పిలుపు మేరకు ముస్తాబాద్ ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల, మన బాధ్యత అనే కార్యక్రమాన్ని శనివారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మళ్లరపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మీసా సంజీవ్, కరేడ్ల మల్లారెడ్డి, మీసా స్వామి, పున్నము అనిల్, వార్డు సభ్యులు వేణు గోపాల్, గంగాల రాజేష్, యాదగిరి, రంజాన్ వెంకటేష్, నర్సింలు పాల్గొన్నారు.

## గంభీరావుపేట గాలివాన బీభత్సం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలంలో శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. భారీ శబ్దాలతో ఉరుములు మెరుపులతో మండలం దద్దరిల్లిపోయింది. గాలివాన బీభత్సానికి నర్మాల, లింగన్నపేట, లింగన్నపేట తండాకు వెళ్లే ప్రధాన రహదారిలో భారీ వృక్షాలు నేలకు ఒరిగాయి. ఈదురుగాలుల బీభత్సానికి పలు గ్రామాల్లో విద్యుత్ వైర్లు తెగిపోయాయి. పలు ఇండ్లలోని పైకప్పు రేకులు గాలివానకు చెల్లాచెదురుగా కొట్టుకపోయాయి. మండల కేంద్రంతో పాటు లింగన్నపేట, మల్లారెడ్డిపేట గ్రామాలలో ఇండ్లు కూలి ఇంట్లోని సామాగ్రి పనికిరాకుండా పోయాయి. భారీ మెరుపులతో కూడిన ఉరుములకు పలు ఇండ్లలోని ఫ్యాన్లు, టీవీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. ప్రకృతి బీభత్సానికి ఇండ్లు కూలి తీవ్ర నష్టం వాటిల్లింది. జరిగిన నష్టానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించాల్సిందిగా బాధితులు కోరుతున్నారు

## చిక్కాల అశ్విన్ రావు మృతి పట్ల కేటీఆర్ సంతాపం

**.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ రామారావు, చిక్కాల రామారావు కుటుంబాన్ని పరామర్శించారు. చిక్కాల రామారావు తనయుడు అశ్విన్ రావు ఆకస్మిక మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అశ్విన్ రావు మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్న కేటీఆర్, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అశ్విన్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# సిరిసిల్ల వార్త

## రామాలయాన్ని సందర్శించిన న్యాయమూర్తులు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని రామాలయాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గడ్డం మేఘన, వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ లు శనివారం సందర్శించారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. వారి రాక సందర్భంగా ఆలయ పూజారి వేణు చారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట స్థానిక ఎస్సై శ్రీకాంత్, ఆలయ కమిటీ నిర్వాహకులు మల్లు గారి నర్సాగౌడ్, మాజీ సర్పంచ్ అక్క పల్లి బాలయ్యలు పాల్గొన్నారు.

# మన బడిమన బాధ్యత

**గంభీరావుపేట, ప్రభాతవార్త**



:కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆదేశాల మేరకు గంభీరావుపేట మండలంలో బిజెపి నాయకులు శనివారం మనబడి మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు, మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణతోపాటు మండల పరిధిలోని నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారం చెట్లను తొలగించారు. మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగంపేట సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల భవిష్యత్తుకు పునాది అన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల పరిశుభ్రతలో పాలుపంచుకోవాలని కోరారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, సర్వోత్తమ్, దేవేందర్ యాదవ్, చంద్రం యాదవ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## అగ్రహారం అంజన్నకు రెండు వాటర్ డిస్పెన్సర్ల అందజేత



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..**

అగ్రహారం శ్రీ జోడంజనేయ స్వామివారి ఆలయానికి రూ. 21000 విలువ గల రెండు వాటర్ డిస్పెన్సర్లను తంగళ్ళపల్లి మండలం కస్బెకట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత పొన్నం లక్ష్మణ్ గౌడ్ అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయ స్వామి ని దర్శించుకొని వాటర్ డిస్పెన్సర్లను ఆలయ పంతులకు అందించారు. ఈ సందర్భంగా అంజన్నపై ఉన్న భక్తితోనే ఆలయానికి తనవంతు సహాయం అందించానని పొన్నం లక్ష్మణ్ గౌడ్ పేర్కొన్నారు..

# బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## -మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో సామాగ్రి దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుజగిత్యాల పట్టణంలోని 40 వ వార్డులో రాచర్ల గంగాధర్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదానికి గురి కావడంతో కాలిపోయిన ఇంటిని పరిశీలించారు ఆర్థిక సహాయం అందించారు. మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి .అధికారులతో ఫోన్ మాట్లాడారు జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి మాట్లాడుతూస్వయం ఉపాధితో జీవనం పొందే గంగాధర్ కుట్టుమిషనుల మరమ్మతులు చేయడం బట్టలు కుడుతు ఉపాధి పొందే నిరుపేద కుటుంబం అన్నారు పూర్తిగా ఇల్లు కాలిపోవడం జరిగింది 60 మిషన్స్ కాలిపోవడం జరిగిందిబాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 10 లక్షల రూపాయలు అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి ఇల్లు పూర్తిగా కాలిపోయింది నివసించే పరిస్థితి లేదు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలి అధికారులతో ఫోన్ లో మాట్లాడితే 8 లక్షల నుండి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు తెలపడం జరిగిందిబాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-బడి బాట కరపత్రాలు ఆవిష్కరించిన..**
**మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం**
**బీర్‌పూర్ ప్రభాత వార్త**




జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు మరియు విద్యా కమిటి , మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం ఆధ్వర్యంలో ఖిబడిబాటఖి కార్యక్రమాన్ని కండ్లపల్లి చుట్టుపక్కల గ్రామాలైన చర్లపల్లి ,రంగాసాగర్, మంగేళ గ్రామాలలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. రాబోయే విద్యా సంవత్సరానికి (202627) గాను పాఠశాలలో ప్రవేశాలు ప్రారంభమైనట్లు తెలియజేస్తూ రూపొందించిన ప్రత్యేక బడిబాట ఫ్లెక్సీ/పోస్టర్‌ను కరపత్రాలను ఉపాధ్యాయులు, గ్రామ ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అందుతుందని, ప్రైవేటుకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరం నుండి పాఠశాలలో ఖిప్రీప్రైమరీఖి తరగతులు కూడా ప్రారంభమవు తున్నాయని, కావున గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ పాఠశాలలో డిజిటల్ తరగతులు, ల్యాబ్ మరియు విశాలమైన ఆటస్థలం. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు మరియు మధ్యాహ్న భోజన వసతి. ప్రతి శనివారం ఖినో బ్యాగ్ డేఖి మరియు సాంస్కృతిక కార్యక్రమాలు. విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా ప్రత్యేక బోధన. ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, తోగిటి సురేందర్, కండ్లపల్లి గ్రామ సర్పంచ్ తోగిటి సత్తవ్వ, రంగసాగర్ గ్రామ సర్పంచ్ బోడ సాగర్, చర్లపల్లి గ్రామ సర్పంచ్ మసీదు తిరుపతి, మరియు కండ్లపల్లి ఉప సర్పంచ్ ఎనగంటి రమేష్, వార్డు మెంబర్లు శ్యామల ,యశోద ,గంగయ్య ,సులోచన రాజన్న, వెంకటేష్ , రాజన్న, గోపి రాజన్న, సంజన శ్రీధర్, రాజేందర్, ఉప్పు మల్లేష్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు జగిత్యాల ఐఎంఏ ముందడుగు

**యాంటీ డ్రగ్ 3కే రన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన**
**ఎమ్మెల్యే డాక్టర్ యమ్ సంజయ్ కుమార్.**
**జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త:**



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఎ)జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జూన్ 26, 2026న నిర్వహించనున్న"యాంటీ డ్రగ్ 3కే రన్" కరపత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ, యువతను లక్ష్యంగా చేసుకుని సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వ్యసనం దేశ భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ దుర్వినియోగంపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు ఐఎంఏ జగిత్యాల చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రోత్సహించేందుకు వైద్యులు ముందుకు రావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు."రన్ స్ట్రాంగ్ - లివ్ ఫ్రీ, సే నో టు డ్రగ్స్" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ 3కే రన్ పాత బస్టాండ్ దగ్గర లోని శ్రీ వివేకానంద మినీ స్టేడియం నుండి ఐఎంఏ భవన్ వరకు జరగనుంది. విద్యార్థులు, యువత, వైద్యులు, ప్రజాప్రతినిధులు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని సమాజానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు..డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ అవగాహన పరుగు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, యువత ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సంకల్పిద్దామని వారు పిలుపునిచ్చింది. ఈ యాంటీ డ్రగ్ 3కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వడ్లూరి శ్రవణ్ కుమార్, డాక్టర్ బండెల విజయ్ , డాక్టర్ ఇనుగురతి రాజశేఖర్ పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## జర్నలిస్ట్ బోనగాని యాదగిరికి తెలుగు వెలుగు జాతీయ పురస్కారం,నంది అవార్డు అందజేత

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,తెలుగు వెలుగు జాతీయ పురస్కార, ప్రతిష్టాత్మకమైన నంది అవార్డును అందుకున్నారు. పత్రిక, సామాజిక సేవా రంగంలో చేసిన కృషికి, సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం 2026 సంవత్సరంలో భాగంగా తెలుగు వెలుగు జాతీయ పురస్కార నంది అవార్డును శనివారం హన్మకొండ టీఎన్జీవో భవన్ లో విశ్వ కళావిరాట్ బ్రహ్మశ్రీ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మశ్రీ అడ్లూరు వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహకులు కాసుల కిరణ్ కుమార్ ,డాక్టర్ వనపర్తి పద్మావతి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత బొనగాని యాదగిరి మాట్లాడుతూ గత రెండున్నర దశాబ్దాల పాటు పత్రికా రంగంలోను, సామాజిక సేవ రంగంలోనూ నేను చేసిన సేవలను గుర్తించిన తెలుగు వెలుగు సాహితీ వేదిక నంది అవార్డును అందజేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈ అవార్డు నా బాధ్యతలను మరింత పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, తెలుగు వెలుగు సాహితీ వేదిక ముఖ్య అతిథులు, ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ ,కార్యనిర్వాహకులు కాసుల కిరణ్ కుమార్ ,అద్దంకి నాగరాజు , ఆచార్య పోలోజు రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం

**కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు**
**చందుర్తి / ప్రభాతవార్త**



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి సీనియర్ నాయకులు అల్లాడి రమేష్ తెలిపారు, మనబడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో "స్వచ్ఛ పాఠశాల "కార్యక్రమంలో ఖి పాఠశాల ఆవరణలు, తరగతి గదులను వుడ్చి శుభ్రం చేశారు, తరగతి గదులను నీళ్లతో కడిగారు, ఈ సందర్భంగా అల్లాడి రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీ నుండి పాఠశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా బండి సంజయ్ పిలుపుమేరకు స్వచ్ఛ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, బండి సంజయ్ పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని త్వరలోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అలాగే తొమ్మిదవ తరగతి చదువుకున్న విద్యార్థులకు కూడా సైకిళ్ల ను అందజేయడం జరుగుతుందన్నారు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల ప్రధానిగా పనిచేసే నెహ్రు రికార్డును బద్దలు కొట్టారన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, మహేందర్, శ్రీనివాస్, అశోక్, యశ్వంత్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ విలీనంపై ప్రభుత్వం సానుకూలం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియపై కరీంనగర్ బస్ స్టేషన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,తన కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి శనివారం వివరాలు వెల్లడించారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే ఉద్యోగుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సానుకూలంగా ఉందని తెలిపారు..గత ఏప్రిల్ సమ్మె సమయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ, ఆర్టీసీ విలీనంతో పాటు వేతన సవరణ, యూనియన్ల పునరుద్ధరణ అంశాలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.విలీన ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ విలీనానికి సంబంధించిన సాంకేతిక, ఆర్థిక , పరిపాలన అంశాలపై ఇప్పటికే సమీక్ష నిర్వహించిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలో పారదర్శక పద్ధతిలో యూనియన్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టనున్నట్లు వెల్లడించారు.



ఎన్నికల్లో మెజార్టీ సాధించిన కార్మిక సంఘాల ప్రతినిధులను ఈ విలీన ప్రక్రియలో భాగస్వాములను చేస్తామని స్పష్టం చేశారు.కార్మిక సంఘాల నుండి వచ్చే సూచనలను క్యాబినెట్ సబ్ కమిటీకి పంపి, అందరికీ ఆమోదయోగ్యంగా, వంద శాతం పారదర్శకంగా విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు..

## బావుపేట రోడ్డుపై బీజేపీ ధర్నా

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

కరీంనగర్ కామారెడ్డి ప్రధాన రహదారిపై బావుపేట స్టేజీ వద్ద రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారై, నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆరోపిస్తూ శనివారం కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షుడు కుంట తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కుంట తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమైన కరీంనగర్ కామారెడ్డి ప్రధాన రహదారి మీదుగా సిరిసిల్ల, వేములవాడ తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు , వాహనదారులు బహు పేట రాగానే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇక్కడి ప్రాంతానికి వందలాది సంఖ్యలో తరలివచ్చే గ్రానైట్ వాహనాల రాకపోకలకు అనుగుణంగా రోడ్డు నిర్మించకపోవడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయన్నారు . ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతల కారణంగా , వర్షపు నీరు ఆ గుంతలలో నిలిచి వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందన్నారు. పూర్తిగా ఇక్కడి ప్రాంతం గుంతలమయమైన రహదారి నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. గత కొంతకాలంగా ఈ ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకీ అధ్వానంగా



మారుతున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో ద్విచక్ర వాహనదారులు, కారు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడి తీవ్రంగా గాయపడ్డారని గుర్తు చేశారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకం కనిపిస్తోందన్నారు. బావుపేట వద్ద దెబ్బతిన్న రోడ్డుకు తక్షణమే శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలనీ, పనులు పూర్తయ్యే లోపు ప్రమాదకర గుంతల వద్ద వాహనదారుల రక్షణ కోసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.వేముల అనిల్ కుమార్, సోమినేని కర్ణాకర్, నేరెళ్ల గంగారం, సోమినేని అజయ్, సటు నవీన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక రిచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఇసుక రిచ్ ను కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువతకు జీవన ఉపాధి లేదని,ఇసుక రిచ్ ఓపెన్ చేసి చాలా మంది కి ఉపాధి కల్పించాలని లక్ష్యంతోనే ఇసుక రిచ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. అక్రమంగా కాకుండా, సక్రమంగా ఇసుక రవాణా చేయాలనీ ట్రాక్టర్ యాజమానులకు తెలిపారు..ఇసుక ట్రాక్టర్లు ఓవర్ స్పీడ్ తో వెళ్లి, ప్రాణాలు పోగొట్టుకోవద్దని ట్రాక్టర్ డ్రైవర్లకు సూచించారు..చాలమంది యువత గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గంజాయి, డ్రగ్స్ కి బానిస కావద్దని సూచించారు..రేణికుంట గ్రామస్తులు క్షేమంగా ఉండాలని కోరుకునే వ్యక్తిని అని అన్నారు.. అనంతరం రేణికుంట ఎల్లమ్మను దర్శించుకున్నారు.. కార్యక్రమం లో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు,ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, ఎలుక రాజు,తమ్మనవేణి రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం స్థల సర్వే

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా అప్ గ్రేడ్ చేస్తూ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసిన సంగతి విధితమే. గతంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థల పరిశీలన కూడా చేసినారు. శనివారం రోజున ఉన్నత పాఠశాల ఆవరణతో పాటు తెలంగాణ క్రీడా ప్రాంగణం స్థలాన్ని పూర్తి స్థాయిలో సర్వే అధికారులు సర్వే నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ దాదాపు 30 కోట్ల ఖర్చుతో ఆధునీకరిస్తూ అధునాతన విద్యా పరికరాలు, అదనపు తరగతి గధులు, స్విమ్మింగ్ పూల్, క్రీడా సామాగ్రి, ప్రత్యేక అధ్యాపకులతో పాటు అన్ని రకాల మోలిక సదుపాయాలతో కార్పొరేట్



పాఠశాలకు దీటుగా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పడే విధంగా ఏర్పాటు చేస్తారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయడం పట్ల ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, పాఠశాల పీడీ సమ్మయ్య, సర్వేయర్ వెంకట్, శ్రీను, అంజయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన పోలీస్ అధికారుల సంఘం

### -పెండింగ్ అలవెన్సులు చెల్లించాలని వినతి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణ కొరకు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి సరెండర్ బిల్లులు రాక ఇబ్బందులు ఉన్నాయని పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు మామిడాల సురేందర్ అన్నారు. మంచిర్యాల జిల్లా పర్యటన కోసం వెళ్లిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కరీంనగర్లో కొద్దిసేపు బసత్ చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారుల సంఘం తరఫున ఆయనకు పెండింగ్ అలవెన్స్ ల మంజూరు కోసం వినతి పత్రం ఇచ్చారు. గత కొంతకాలంగా కరీంనగర్ జిల్లా పోలీస్ సిబ్బందికి టిఏ బిల్లులు మంజూరు కావడం లేద ని ఇతర జిల్లాల్లో బిల్లులు వచ్చినప్పటికీ ఇక్కడ ఆ పరిస్థితి లేదని వివరించారు. సమయానికి బిల్లులు రాక ఆర్థికపరమైన ఇబ్బం దులతో పోలీసులు నిరుత్సా హానికి గురవుతున్నారని పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించేందుకు నిధులు విడుదల చేయాలని కోరారు.



# కరీంనగర్ వార్త

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

**కరీంనగర్ టౌన్ , ప్రభాతవార్త:**



మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఉన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిల, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో

## నేతలు శ్రమదానం

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల సేవా స్ఫూర్తితో మన బడి మనబాధ్యత కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధి ప్రభుత్వ పాఠశాలల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు,కేంద్రమంత్రి బండి సంజయ్ పిలుపుమేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం మానకొండూరులోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని బిజెపి నాయకులు అందరు కలిసి తొలగించారు.ఈ కార్యక్రమంలో మండల స్వచ్ఛ పాఠశాల ఇంచార్జ్ సి హెచ్ నరసింహారాజు, మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు బాషబోయిన ప్రదీప్ యాదవ్, శీలం కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు మియాపురం లక్ష్మణ చారి, కోండ్ర సురేష్, సునంద్, బలరాం, రమణయ్య, అవుదారి విజయ, వరప్రసాద్, రమేష్,పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమం

## - శ్రమదానం చేసిన బీజేపీ నాయకులు



**జమ్మికుంట హుజూరాబాద్, ప్రభాతవార్త:** దేశాన్ని పరిశుభ్రమైన భారతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో బీజేపీ నాయకులు స్వచ్ఛత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "స్వచ్ఛ పాఠశాల – స్వచ్ఛ భారతం" అనే సంకల్పంతో శనివారం పట్టణంలోని 23వ వార్డులో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల (గర్ల్స్ హై స్కూల్)లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, మొక్కల చుట్టూ పెరిగిన కలుపు మొక్కలను తొలగించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదుల పరిసర ప్రాంతాలు, డ్రైనేజీ ప్రాంతాలను శుభ్రం చేసి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించారు. విద్యార్థినులు ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యాలను గ్రామాలు, పట్టణాల స్థాయిలో విజయ వంతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెరగడంతో పాటు క్రమశిక్షణ, బాధ్యతాయుత భావన కూడా పెంపొందుతుందని తెలిపారు. చిన్నారులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం వైపు నడిపించ వచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, చెత్తను వేర్వేరుగా సేకరించి సరైన విధంగా పారవేసే చర్యలు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని, ముఖ్యంగా వర్షాకాలంలో పరిశుభ్రత మరింత అవసరమని నాయకులు వివరించారు. అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పాఠశాల పరిశుభ్రతను కాపాడాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను ఆదర్శవంతమైన విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు. పరిశుభ్రమైన పాఠశాలలు విద్యార్థుల్లో సానుకూల ఆలోచనలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. స్వచ్ఛ భారత్ లక్ష్య సాధన కోసం భవిష్యత్తులో కూడా పాఠశాలలు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాల్లో ఇలాంటి స్వచ్ఛత కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని వెల్లడించారు. సమాజ అభివృద్ధికి పరిశుభ్రతే మొదటి మెట్టు అని, ప్రతి పౌరుడు ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేష్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఠాకూర్ రాజేష్, రాకేష్, యంసాని సమ్మయ్య, కోరే రవీందర్, సమ్మయ్య ఉడుగుల మహేందర్, పత్తి జనార్దన్ రెడ్డి, మోడెం రాజు, శరత్ లతో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కమలాపూర్ మండల వ్యాప్తంగా స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం విజయవంతం

కమలాపూర్: ప్రభాతవార్త.



ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచనలతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలో ˘మన బడి – మన బాధ్యత్త కార్యక్రమంలో భాగంగా ˘స్వచ్ఛ పాఠశాల్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు మండలంలోని కమలాపూర్, అంబాల, భీంపల్లి, శనిగరం, మాదన్నపేట్, ఉప్పల్, శంభునిపల్లి, మర్రిపల్లిగూడెం, పంగిడిపల్లి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, పరిశుభ్రత పట్ల సమాజంలో బాధ్యత పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని కార్యకర్తలు తెలిపారు. పిల్లలు పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకునేందుకు ఇది తోడ్పడుతుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 16న మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల కోసం బీజేపీ కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించి గడపగడపకు వెళ్లి అవగాహన కల్పించనున్నారు. ˘మన ఊరు – మన బడ్డి నినాదంతో ప్రతి బిడ్డను ప్రభుత్వ బడిలో చేర్పించేలా ప్రజలను చైతన్యపరుస్తామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా శ్రమదానం చేశారు.

# మన బడి మన బాధ్యత

## స్వచ్ఛ పాఠశాలలుగా తీర్చిదిద్దడం మన బాధ్యత..



**జమ్మికుంట హుజూరాబాద్, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ మాన బడి మన బాధ్యత సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాలలుగా తీర్చిద్దాలని పిలుపు మేరకు, శనివారం జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలోని క్లాస్ రూమ్ లను నీటితో కడిగి, బయట చెత్తను తొలగించి పట్టణంలోని పది పాఠశాలలను శుభ్రం చేయడం జరిగినట్లు జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు తెలిపారు, అందులో భాగంగా ప్రతి స్కూల్ కి ఒక ఇంచార్జీ నియమించి స్వచ్ఛా పాఠశాల కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన జిల్లా, పట్టణ పధాదికారులు, బూత్ అధ్యక్షులకు, సీని యర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, వారిని ప్రోత్స హించేందుకు గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 20 వేల సైకిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు, ఈ సంవత్సరం ఒకే విడతలో ఇరువై వేల సైకిల్స్ పంపిణీ చేయనున్నట్లు కేంద్ర మంత్రి సంజయ్ తెలిపారని, శుభ్రమైన వాతావరణంలో పిల్లలు చదువుకునే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఇల్లదకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సీతారామ చంద్రస్వామి ఆలయ మాజీ చైర్మెన్ కంకణాల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాలగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, కోలకాని రాజకుమారి, గుర్రం కావ్య పరుశురాం, తుర్పాటి చందన శంకర్, జీడి మల్లేష్, టంగుటూరి రాజ్ కుమార్, పట్టణ ప్రధానకార్యదర్శులు కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఉపాధ్యక్షులు అడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, కేస స్వరూప, అప్పం మదు, కొండ్లే నగేష్, గంగాభవాని, ఆకుల పోచయ్య, పలువురు బూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పాఠశాలలుగా తీర్చి దిద్దడం మన భాద్యత.

**వీణవంక, ప్రభాత వార్త:** పాఠశాలలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే మనభాధ్యతని మండల బీజేపీ అధ్యక్షుడు బత్తిని నరేష్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలనను పురస్కరించుకొని కరీంనగర్ ఎం పి, కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు శని వారం మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నర్సింగాపూర్ లోని ప్రాథమికోన్నత పాఠశాలలో బీజేపీ నేతలు తరగతి గదులను నీటితో కడిగి ,బయట చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, వీణవంక ఇంచార్జి గణపతి బీజేపీ నేతలు సముద్రాల దామోదర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



# అగ్నికి ఆహుతైన

## రైతుల విద్యుత్ మోటార్లు,



**వీణవంక, ప్రభాత వార్త :** వీణవంక మండలము పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులోని చేపూరి రాజు, చేపూరి సమ్మయ్య, బండారి శ్రీనివాస్ ల పంట పొలాల్లో శనివారం అకస్మాత్తుగా మంటలు వ్యాపిస్తుండదముతో వాటి దగ్గర్లో నివాసముంటున్న తాళ్ళపల్లి రాజు గమనించి అగ్నిమాపక సిబ్బంది కి సమాచార మందించడంతో ,ఆ. మంటలు ఇండ్లల్లో కి వ్యాప్తి చెంద కుండా అగ్నిమాపక యంత్ర సిబ్బంది మంటను ఆర్పి వేశారు. అనంతరం పొలాల్లోని మంటలను ఆర్పేసరికి పై రైతులకు చెందిన విద్యుత్ మోటార్లు, వైర్లు, పైపులు కాలిబుడిదైపోయినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వంపై టాప్ర ఆగ్రహం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఉద్యోగులకు, పెన్షనర్లకు అమలు చేయాల్సిన నూతన పీఆర్సీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సరికాదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలో టాప్రా అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి సంబంధించి ఎలాంటి స్పష్టమైన విధివిధానాలు ప్రకటించకుండానే, ముందస్తుగా మినహాయింపులు చేపట్టడం ఉద్యోగ, పెన్షనర్లను మోసం చేయడమేనని మండిపడ్డారు. డ్రాయింగ్, డిస్బర్స్‌మెంట్ అధికారులు చేయాల్సిన పనిని, ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండానే సచివాలయంలోని ఫైనాన్స్ అధికారులు చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధమని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ స్కీమ్ అమలుకై సరైన విధివిధానాలు జారీ చేసిన తర్వాతనే మినహాయింపులు కొనసాగించాలని స్పష్టం చేశారు. గతంలో జేఏసీతో జరిగిన చర్చల్లో నెల రోజుల్లోపు పీఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఆ నివేదికను తెప్పించుకోకపోవడం ప్రభుత్వం యొక్క ద్వంద్వ నీతికి నిదర్శనమని జనార్ధన్ విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నివేదికను తెప్పించుకోవాలని, నూతన పీఆర్సీని జూలై 2023 నుండి కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ లను వెంటనే విడుదల చేయడంతో పాటు, పెన్షనర్లకు సంబంధించిన ఇతర పెండింగ్ బిల్లులన్నింటికీ తక్షణమే నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో టాప్రా హుజూరాబాద్ యూనిట్ అధ్యక్షులు భారత ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, కార్యవర్గ సభ్యులు బొంగోని వెంకటయ్య, తాటిపాముల కనకయ్య, దొంత హరికిషన్, గూడూరి స్వామి రెడ్డి, గాజర్ల బుచ్చిరాజం, శబ్ద ప్రకాష్, నల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక గుర్తింపు లేక సంచార జాతులు అన్యాయానికి గురయ్యాయి

పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుడ్ల సమ్మయ్య

అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు, చిత్ర పటాలకు పాలాభిషేకం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సుమారు 150 ఏళ్లుగా సామాజిక గుర్తింపు లేక సంచార జాతులు అన్యాయానికి గురయ్యాయని పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుడ్ల సమ్మయ్య అన్నారు. దశాబ్దాలుగా సామాజిక గుర్తింపు కోసం ఎదురుచూస్తున్న పూసల కులాన్ని డీనోటిఫైడ్ నోమాడిక్ ట్రైబ్స్ (డీఎన్టీ) జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూసల సంఘం నాయకులు శనివారంసంబరాలు జరుపుకున్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుడ్ల సమ్మయ్య మాట్లాడుతూ సరైన సామాజిక గుర్తింపు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న సంచార జాతులకు ఈ నిర్ణయం ఒక గొప్ప ఊరటనిస్తుందన్నారు. ఇది తమ హక్కుల సాధనలో చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. 30 జనవరి 2026న బీసీ కమిషన్ సమగ్ర అధ్యయనం చేపట్టి, పూసల కులంతో సహా మొత్తం 51 కులాలను



డీఎన్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్నారు. దీనితో మే 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించగా, తాజాగా అధికారిక గెజెట్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఇకపై సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో సంచార జాతులు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, సంక్షేమ పథకాలు ఇకపై మరింత సమర్థవంతంగా తమ వర్గాలకు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుడ్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు పొదిల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు పట్టెం రసయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి ప్రశాంత్, కోశాధికారి జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చేని కేశవులు, పట్టణ సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి శ్రీనివాస్, కోనేటి శ్రీనివాస్, గుడ్ల దుర్గేశం, నాగిశెట్టి నాగేష్, గుడ్ల శ్రీనివాస్, ముద్రకోల తిరుపతి, ముద్రకోల రమేష్, చేని సాయి పాల్గొన్నారు.

# ప్రమాద స్థలంలో వీడియోలు తీయడం ఆపి బాధితులను రక్షించే దిశగా ముందుకు రండి

మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ రాజీవ్‌రెడ్డి,

ఆర్థోపెడిక్ సర్జన్ వేణుగోపాల్

పెద్దపల్లి, ప్రభాతవార్త:




ప్రమాద స్థలంలో వీడియోలు తీయడం ఆపి బాధితులను రక్షి ంచే దిశగా ప్రజలు ముందుకు రావాలని మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ రాజీవ్‌రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ముఖ్యంగా యువత అధిక వేగం, నిరక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ట్రామా కేసుల్లో గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని, రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంటను వైద్య రంగంలో గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందితే మెదడు, వెన్నెముక, అంతర్గత అవయవాలకు జరిగిన నష్టాన్ని తగ్గించవచ్చన్నారు. రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు, వెన్నెముక దెబ్బతినడం, ఎముకలు విరగడం, అంతర్గత రక్తస్రావం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయన్నారు. ప్రమాదం తర్వాత కొంతమంది బాధితులు బయటకు బాగానే కనిపించినా లోపల మెదడు రక్తస్రావం వంటి తీవ్రమైన సమస్యలు ఉండే అవకాశం ఉందన్నారు. తలకు బలమైన దెబ్బ తగిలినప్పుడు తలనొప్పి, వాంతులు, మూర్ఛ, స్పృహలో మార్పులు కనిపిస్తే వెంటనే న్యూరో వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్సపై ప్రజలకు అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిపై చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, ప్రభుత్వం గుడ్ సమారిటన్ నిబంధనల ద్వారా రక్షణ కల్పిస్తోందని తెలిపారు. అందువల్ల ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి బాధితులను ఆసుపత్రికి చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో మార్కెటింగ్ హెడ్ కోట కర్ణాకర్, బోంగోని హరీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాల మీదికి తెచ్చిన మండీ బిర్యానీ

-మెడికల్ కళాశాలకు చెందిన 11 మంది మెడికోస్ ఆసుపత్రి పాలు

-కలకలం రేపిన ఘటన -బర్త్‌డే వేడుక విషాధం

-రెస్టారెంట్ల తీరుపై ప్రజా సంఘాల ఆగ్రహం

గోదావరిఖని, ప్రభాత వార్త:





స్నేహితుడి పుట్టినరోజు వేడుక కోసం వెళ్లిన వైద్య విద్యార్థులకు చేదు అనుభవం ఎదురైంది. గోదావరిఖని లోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్)కు చెందిన 11 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ బారిన పడి ఆసుపత్రి పాలవడం స్థానికంగా కలకలం రేపింది. పరీక్షల ఒత్తిడి ముగిసిన ఆనంద వేళ అనూ హ్యంగా ఆందోళనగా మారింది. సమాచారం మేరకు, సిమ్స్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు పూర్తికావడంతో ఓ సహ విద్యార్థి జన్మదిన వేడుకను జరుపుకునేందుకు దాదాపు 12 మంది విద్యార్థులు శుక్రవారం రాత్రి కవిత థియేటర్ సమీపంలోని ఓ హోటల్‌కు వెళ్లారు. అక్కడ మండీ బిర్యానీ తిన్న అనంతరం హాస్టల్‌కు చేరుకున్న కొద్దిసేపటికే పలువురికి వాంతులు, విరేచనాలు, తీవ్రమైన కడుపునొప్పి లక్షణాలు కనిపించాయి. పరిస్థితి విషమించడంతో బాధిత విద్యార్థులను హుటాహుటిన గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా మారినప్పటికీ వైద్యులు సకాలంలో చికిత్స అందించడంతో ప్రమాదం తప్పింది. చికిత్స అనంతరం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా మారడంతో వారిని డిశ్చార్జ్ చేసినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఈ ఘటన కళాశాల హాస్టల్ మెస్‌లో కాకుండా బయటి హోటల్‌లో చోటుచేసుకుంది. అయినప్పటికీ పట్టణంలోని హోటళ్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు, నిల్వ విధానాలపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## తనిఖీలు ఎక్కడ..?

విద్యార్థులు, యువత ఎక్కువగా సందర్శించే హోటళ్లలో ఆహార భద్రతా నిబంధనలు ఎంతవరకు అమలవుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆహార భద్రతా శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా లేదా అనే అంశంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## విచారణకు డిమాండ్

ఈ ఘటనకు కారణమైన ఆహార నమూనాలను పరీక్షి ంచి వాస్తవాలను వెల్లడించాలని, నిరక్ష ్యం తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఒక సాధారణ బర్త్‌డే పార్టీ ఆహార భద్రతపై పెద్ద చర్చకు దారి తీయడం ప్రస్తుతం గోదావరిఖనిలో హాట్ టాపిక్‌గా మారింది.

# పెద్దపల్లి వార్త



## వరి కొయ్య కాళ్లకు నిప్పంటించడంతో పామాయిల్ తోట దగ్ధం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో ఒద్దుల శివారు ఎక్కిరాల రామస్వామి ఎకరం పామాయిల్ తోట వరి కొయ్య కాలు, కాలుతూ తన ఎకరం పామాయిల్ తోట, డ్రిప్పు పైపులు నిప్పంటుకొని కాలిపోయా యని, బాధితుడు రామస్వామి తెలి పారు. తమని ఎలాగైనా ప్రభుత్వం ఆదుకొని సహాయం అందించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే పిల్లలకి ..2 వేలు

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని శానగోండ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈ




కార్యక్రమంలో పాల్గొన్నా గ్రామ సర్పంచ్ జీల రాజు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యుత్ తో పాటు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు పాఠశాలలో పిల్లలను చేర్పిస్తే పిల్లలకి బహుమతిగా సంవత్సరానికి 2000 రూపాయలు ఇవ్వనున్నట్టు సర్పంచ్ రాజు తెలిపారు విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు అన్ని సౌకర్యాలు అందుతాయి గనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు

## నేత్రదాత కొట్టే రాజవీరమ్మ సంస్మరణ సభ

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత కొట్టే రాజ వీరమ్మ సంస్మరణ సభను కుటుంబ సభ్యులు అలాగే సదాశయ ఫౌండేషన్ మేరుగుభీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు అనంతరం వారికుటుంబ సభ్యులు భర్త కొట్టే భీమయ్య అల్లుడు కూతురు బోలుగొద్దు. హరీష్ బాబు విజయలక్ష్మి ్మ మనమరాలు స్నేహ మనవడు సాయి తేజ లకు సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మేరుగు సారంగం బాలసాని సంతోష్ బండారి కుమార్ గోపతి సదానందం క్యాతం భాగ్యలక్ష్మి ్మ. ఎలుగం పద్మ.పాల్గొన్నారు.

## పెద్దపల్లి టౌన్ ఎస్ఐగా కే. నరేష్ బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) కే. నరేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో బాధ్యతలు నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు.

# శభాష్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం... ప్రతినిధి అంటే ఇలాగే ఉండాలి

**సమస్యలు అంటే పారిపోయే రోజుల్లో ఎదురెళ్లి పరిష్కరిస్తున్న మేడిపల్లి సత్యం**

**దుబాయిలో మృతదేహాల వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి,ప్రభాతవార్త: సమస్యలు ఉన్నాయంటే ముఖం చాటేయడం, కాలయాపన చేయడం, పట్టించుకోకపోవడం, అందుబాటులో లేకపోవడం, ప్రజా సమస్యలను బాధ్యతగా తీసుకోకపోవడం, సమస్యలను పరిష్కరించే సత్తా లేక పారిపోవడము జరుగుతున్న నేటి సమాజంలో భిన్నంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యలే నా సమస్యలు అంటూ సమస్యలకు ఎదురు వెళ్లి వాటిని పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను నేడు చొప్పదండిలో శభాష్ మేడిపల్లి సత్యం... మాకు కావలసిన ఎమ్మెల్యే మీరే అంటూ ప్రజల నుండి రోజురోజుకు మద్దతు పెంచుకుంటూ, ప్రజల మన్ననలు పొందుతున్నారు. సమస్యను సాధించడమే లక్ష్యంగా పొట్టకూటి కోసం గల్ఫ్ వెళ్లి అక్కడ రోడ్డు ప్రమాదంలో ఏడుగురు కార్మికులు మృతి చెందడంతో పాటు తొమ్మిది మంది గాయపడిన విషయాన్ని తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం క్షణం ఆలోచించకుండా స్వతహాగా ఇండియా నుంచి దుబాయ్ బయలుదేరి వెళ్లారు. అక్కడే ఉండి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అక్కడి అధికారులతో అనుక్షణం దుబాయ్ అధికారులతో, కంపెనీ అధికారులతో చర్చలు జరిపి మృతుల కుటుంబాలకు మేలు చేసేందుకై అహర్నిశలు కృషి చేస్తున్నారు. గెసిస్ సోనాపూర్ లోని మార్చురీలో చొప్పదండి నియోజకవర్గం కి చెందిన గొల్లపల్లి తిరుపతి, సయ్యద్ సలీం, అబ్దుల్ రఫీక్ ముగ్గురి మృతదేహాలను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి నివాళులు అర్పించారు. మృతదేహాలను దుబాయ్ నుంచి హైదరాబాదుకు తరలించే ప్రక్రియలో భాగంగా మార్చురిని సందర్శించిన ఎమ్మెల్యే ఆదివారం లోగా మృతదేహాలను ఇండియాకు తీసుకువచ్చేందుకు తీవ్ర ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. గతంలో గల్ఫ్ లో మృతి చెందిన వారి మృతదేహాలను ఇండియాకు తీసుకురావాలంటే కనీసం రెండు నెలలు పట్టేది. మృతదేహాలను ఇండియాకు తీసుకువచ్చేందుకు ఇక్కడినుండే ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేసేవారు. దీనికి భిన్నంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా దుబాయ్ వెళ్లి గత మూడు రోజులుగా అక్కడే ఉండి అటు అధికారులతో, కంపెనీ ప్రతినిధులతో, ఇటు తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ సమస్యను పరిష్కరించే దిశగా ముందడుగు వేశారు. గతంలో ఏ కంపెనీ కూడా మృతుల కుటుంబాలకు ప్రకటించని ప్యాకేజీని చొప్పదండి ఎమ్మెల్యే చొరవ చూపడంతో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురు కార్మికులు, గాయపడిన 9 మందికి 10 లక్షల దిర్హం లు ఇండియా రూపాయల్లో 2.60 కోట్లు మానవతా సహాయ ప్యాకేజీ యూఏఇ కి చెందిన బుర్జిల్ హోల్డింగ్స్ చైర్మన్ ప్రముఖ వ్యాపారవేత్త బిలియనీర్ డా. షంషీర్ వలియల్ ప్రకటించడంలో ఎమ్మెల్యే చొరవ అభినందనీయం. ఈ ప్రకటన ద్వారా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష దిర్హం లు అంటే ఒక్కో కుటుంబానికి 26 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందనుంది. గాయపడిన 9 మందికి కూడా వైద్య చికిత్స, పునరావాసం, ప్రభావిత కుటుంబాల పిల్లల విద్య కోసం కూడా సహాయం చేస్తారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దుబాయ్ అధికారులతో మాట్లాడి డా. షంషీర్ వలియల్ తోపాటు బుర్జిల్ హోల్డింగ్స్ ప్రతినిధులను హైదరాబాదుకు ఆహ్వానించామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి సమక్షంలో మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేసే విధంగా వారిని కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మృతదేహాలను తీసుకువచ్చే క్రమంలో ఇక్కడి ఫార్మాలిటీస్ అన్ని కూడా త్వరగా పూర్తిచేసి ఆదివారంలోగా ఇండియాకు వారి స్వస్థలాలకు పంపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.

# చొప్పదండి వార్త

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వ అండ

**జగిత్యాల కలెక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే సత్యం**



చొప్పదండి,ప్రభాతవార్త: దుబాయ్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడమే కాకుండా.. వారి అంత్యక్రియలకు సైతం ఎలాంటి ఇబ్బంది కలగకుండా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏర్పాట్లు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ తో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి మృతదేహాలు ఈరోజు రాత్రికి హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటాయని కలెక్టర్‌కు సమాచారం అందించారు. వారి కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అండగా నిలవాలని ఆయన కోరారు. అంత్యక్రియల నిమిత్తం అధికారుల ద్వారా వారికి తగిన ఏర్పాట్లు చేయించి, ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే గారు కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ బడుల సంరక్షణకు పౌర సమాజం కదలాలి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

చొప్పదండి,ప్రభాతవార్త: ప్రభుత్వ బడులు సంరక్షించడానికి పౌర సమాజం నడుం బిగించవలసిన అవసరం ఉన్నదని కార్పొరేట్ పాఠశాల ఫీజులు పేద మధ్యతరగతి వారికి గుదిబండగా మారుతున్నాయని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు ఈ మేరకు శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు చొప్పదండి మండలం రాగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించి సరస్వతి మాత విగ్రహానికి పూజ అర్పించారు. ప్రభుత్వ బడులలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, మౌలిక వసతులు, క్రీడా స్థలాలు ప్రైవేటు బడుల కన్నా మిన్నగా ఉన్నాయని ప్రభుత్వ బడులను సంరక్షించుకోకపోతే భవిష్యత్తులో పేద మధ్య తరగతి వర్గాల వారు పాఠశాల విద్యను కొనుక్కోవలసిన పరిస్థితి వస్తుందని ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచడం ద్వారా వాటిని నిలుపుకోవలసిన పరిస్థితి ఉన్నదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు.పేద విద్యార్థులు మధ్యలోనే బడి మానివేయటం ఆందోళనకరమని పాఠశాల స్థాయిలో డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను బడిలో చేర్పించవలసిన బాధ్యత గ్రామ పెద్దలు స్వీకరించాలని అప్పుడే అందరికీ విద్య అందాలన్న రాజ్యాంగ నిర్మాతల కోరిక నెరవేరుతుందని కృష్ణారెడ్డి అన్నారు.కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండేటి శివశంకర్, మండల ఉపాధ్యక్షులు సింగసాని కనకయ్య, వార్డు సభ్యులు ఆవుల శ్రీనివాస్, సిరవేని మల్లేశం నాయకులు గోపు దామోదర్ రెడ్డి కళ్లెం లచ్చిరెడ్డి, గుండె వెంకటేష్,ఎరుకల తిరుపతి గౌడ్ గొల్లపల్లి మునీందర్, గసిగంటి రవి,మ్యాకల రాములు రాచకొండ ఉమేష్, తడిగొప్పుల సాయి కిరణ్, పులి రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

**డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

చొప్పదండి,ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపి భావి భారత పౌరులుగా ఎదగాలని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి సూచించారు. గత నెల రోజులుగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో విద్యార్థులు సుమారు 30 మంది పాల్గొన్నారు. శనివారం ఉచిత వేసివి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం కు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెం పొందుతుందని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడ పట్ల ఆసక్తి చూపి జిల్లా, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో రాణించాలని అన్నారు. గత నెల రోజులుగా పట్టణంలో నిర్వహిస్తున్న ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరంకు 30 మంది హాజరైన విద్యార్థులను, శిక్షకులు శ్రవణ్ కుమార్, చంద్రమోళిలను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు బొడిగె వెంకటేష్, మేడి శంబయ్య, యామ మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు



## చొప్పదండి జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమం



చొప్పదండి, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని, బీజేపీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు చొప్పదండి పట్టణ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం "మన బడి - మన బాధ్యత", "స్వచ్ఛత అభియాన్" కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా కోశాధికారి వైద రామానుజం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉదయం నాయకులతో కలిసి ఖిటిఫిన్ బైఠక్ఖి నిర్వహించిన అనంతరం, పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వైద రామానుజం గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల పునఃచేరిక విద్యాభివృద్ధిపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,13 వ వార్డ్ కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్, బి జె వై ఎం జిల్లా నాయకులు మంచికట్ల మల్లేశ్, సమర్ రెడ్డీ, తాడూరి రామకృష్ణ, అర్ధవెల్లి శ్రీనివాస్, కోటగిరి ప్రశాంత్, అనుకారి సాయికృష్ణ, బి జె వై ఎం పట్టణ అధ్యక్షులు గంగు సంపత్, మహిళ మోర్చ అదెక్షురాలు పెంచికాల రామదేవి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు అమరగొండ తిరుపతీ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మనిష్ రెడ్డి, ఎగురుల అంజయ్య, సిరిపురం గంగారం, జాగిరి రాజేందర్, పోనాల అజయ్ తో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు.

# అబద్ధాల ప్రచార వేదికగా ఎస్ఐఆర్‌ను మార్చిన బిఆర్ఎస్

- జీవన్ రెడ్డి వ్యాఖ్యలతో వైఎస్ఆర్ ఆత్మ ఘోషిస్తుంది
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:**

ఎస్ఐఆర్ కార్యక్రమం పేరుతో నిర్వహిస్తున్న సభను బిఆర్ఎస్ నాయకులు అబద్ధాల ప్రచార వేదికగా మార్చారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వేములవాడలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ వేములవాడలో నిర్వహించి సమావేశం వాస్తవాలను వక్రీకరించి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని అన్నారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలకు వైఎస్ఆర్ ఆత్మ ఘోషిస్తుందన్నారు. కెసిఆర్, బిఆర్ఎస్ నాయకత్వం గతంలోనూ అబద్ధాలతోనే రాజకీయ మనుగడ సాగించిందన్నారు. ప్రజలు ఆ వాస్తవాలను గుర్తించే 2023లో అధికారానికి దూరం చేశారన్నారు. అయినప్పటికీ తమ తప్పులను సమీక్షించుకోకుండా మళ్లీ అసత్య ప్రచారానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు. కెటిఆర్ సభ ద్వారా ఒక తప్పుడు ప్రచారానికి శ్రీకారం చుట్టారని, కెటిఆర్ కల్వకుంట్ల కుటుంబం మాత్రమే అద్దాలు ఆడుతారు అనుకున్నానని, కానీ నేడు వాళ్లతో జీవన్ రెడ్డి కూడా కలిసిపోయారన్నారు. 2014లో రూ.75వేల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని బిఆర్ఎస్‌కు అప్పగిస్తే, పదేళ్లలో రూ.8లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. బిఆర్ఎస్ చేరిన జీవన్ రెడ్డి వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్



కుంగిపోయిన తర్వాత కూడా దానికి సంబంధించిన లోపాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టివేయడం సరికాదన్నారు. వేములవాడ అభివృద్ధిపై బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు పూర్తిగా నిరాధారమన్నారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి అన్ని విధాలుగా అవకాశాలు కల్పించిందని, అయినప్పటికీ ఇప్పుడు పార్టీపై విమర్శలు చేయడం సరైన రాజకీయ సంస్కృతి కాదన్నారు. వేములవాడ ప్రజలు, రైతులు ఎంతో చైతన్యవంతులని, ఎవరి హయాంలో ఏ అభివృద్ధి జరిగిందో వారికి బాగా తెలుసునని అన్నారు. రానున్న రోజుల్లో వేములవాడ, సిరిసిల్ల నియోజక వర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. గత పదేళ్లలో వెనుకబడిన వేములవాడను అభివృద్ధి పథంలో నడిపిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులున్నారు.

# గ్రామాభివృద్ధికి ఎస్‌డీఎఫ్ నిధుల మంజూరు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో కార్యకర్తలకు దిశానిర్దేశం

పార్టీ బలోపేతంతో పాటు అభివృద్ధిపై చర్చ

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్‌నగర్ గ్రామంలో శనివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేస్తూ, రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని నిర్ణయించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు గ్రామీణ ప్రజలకు అందేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని నాయకులు సూచించారు. అదేవిధంగా, ఫాజుల్‌నగర్ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని ఎస్‌డీఎఫ్ నిధులను మంజూరు చేయించినట్లు సమావేశంలో పేర్కొన్నారు. గౌడ సంఘం భవన నిర్మాణానికి రూ.4 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.3 లక్షలు, ప్రభుత్వ పాఠశాలలో బోరు మోటార్ ఏర్పాటుకు రూ.1.80 లక్షల నిధులను మంజూరు చేసిన ప్రొసీడింగ్స్ అందినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, సంక్షేమం మరియు పార్టీ బలోపేతం లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సోయినేని కర్ణాకర్, గ్రామ సర్పంచ్ నికితశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వకులాభరణం శ్రీనివాస్, రంగు వెంకటేశం గౌడ్, సామ తిరుపతిరెడ్డి, అనిల్, తిరుపతి, కాశి గౌడ్, పెద్దులు, గోవర్ధన్ తదితరులతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

- మాస శివరాత్రి, శని త్రయోదశి సందర్భంగా తరలివచ్చిన భక్తజనం

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. మాస శివరాత్రి, శని త్రయోదశి, వేసవి సెలవులు, రెండో శనివారం కావడంతో భక్తజనం తరలివచ్చారు. ఆలయానికి చేరుకున్న భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారికి కోడె మొక్కులు, తలనీలాలు సమర్పించారు. అభిషేకాలు, అన్నపూజ, నిత్య కళ్యాణం, చండీ హోమం, కుంకుమ పూజ, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చనలతోపాటు వివిధ పూజా కర్యాక్రమాలలో పాల్గొని తమ మొక్కులను చెల్లించుకున్నా శని త్రయోదశి సందర్భంగా భక్తులు స్వామివారికి నువ్వుల నూనె, పాలు, పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించి, నవధాన్యాలు, నల్ల వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నవగ్రహాలు, శనేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని నవగ్రహాలకు ప్రతీకగా భావించే తొమ్మిది చెట్లకు ప్రదక్షిణలు చేసి, శ్రీ ఆంజనేయ స్వామి వారికి 11 ప్రదక్షిణలు నిర్వహించి, తిరిగి శ్రీ భీమేశ్వర స్వామివారికి అభిషేకాలు సమర్పించారు. అనంతరం భక్తులు ఆలయ అనుబంధ దేవత అయిన శ్రీ



బద్ధి పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈవో ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులకు తగిన సూచనలు చేస్తూ, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహా లింగార్చన కార్యక్రమం వైభవం జరిగింది. రాజన్న ఆలయాభివృద్ధిలో భాగంగా ఆలయ అర్చకులు, వేద పండితులు సాయంత్రం వేళ ఏకాంతంగా 365 జ్యోతులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నర్సింగాపూర్ లో నకిలీ బాబాలు సంచారం

**చందుర్తి / ప్రభాతవార్త**

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో నకిలీ బాబాలు ( దేశ గురువు) సంచరించారు, వేములవాడ రూరల్ మండలం వెంకటంపల్లి, అచ్చనపల్లె గ్రామంలో సంచరించిన బాబాలు శనివారం నర్సింగపూర్ గ్రామానికి చేరుకొని గ్రామంలో పూజలు చేస్తామని చెప్పడంతో విషయాన్ని గ్రామస్తులు పోలీసులకు సమాచారమివ్వడంతో పోలీసులు జోక్యం చేసుకొని బాబాలను గ్రామం నుండి తరలించారు, ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు నకిలీ బాబాలను నమ్మి మోసపోవద్దు అన్నారు.

## వేములవాడ వార్త

# పెరుక రాజుకు కాళోజి సాహిత్య పురస్కారం

**చందుర్తి / ప్రభాతవార్త**



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ జాతీయ కవి, బహుభాషావేత్త, రచయిత, గేయకవి, అనువాదకుడు డా. పెరుక రాజు కు సాహిత్య రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకమైన కాళోజి సాహిత్య పురస్కారం వరంగల్ లో శనివారం అందుకున్నారు తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారానికి ఎంపికయ్యారు, తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన రచనల ద్వారా తెలుగు సాహిత్యానికి ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. కూలీ, రైతు కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగిన డా. పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో సేవలందిస్తున్నారు. జాతీయ కవిగా, గేయకవిగా, రచయితగా, అనువాదకుడిగా అనేక భారతీయ భాషల మధ్య భావాలను, సంస్కృతులను అనుసంధానిస్తూ విశేష కీర్తిని సంపాదించారు. సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ ఆయన విశేష కృషి చేస్తున్నారు. పేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం "మై గిఫ్ట్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, "ప్రోత్సహించడమే మై గిఫ్ట్" అనే సిద్ధాంతంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ ఏడాదిలోనే డా. పెరుక రాజు పలు ప్రతిష్ఠాత్మక సాహిత్య పురస్కారాలు అందుకోవడంతో పాటు అనేక గౌరవాలను సొంతం చేసుకున్నారు. ఆంగ్ల పత్రికల్లో రోజువారీ కాలమ్స్ రాస్తూ సాహిత్య చింతనను మరింత విస్తరిస్తున్నారు. డా. పెరుక రాజు కు లభించిన ఈ గౌరవం ఆయన సాహిత్య ప్రతిభకు మాత్రమే కాకుండా జాతీయ విలువలు, సామాజిక బాధ్యత, సాంస్కృతిక సమైక్యత పట్ల ఆయనకున్న అంకితభావానికి నిదర్శనమని సాహితీవేత్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ రాజు కుమార్, డాక్టర్ విష్ణువర్ధన్, కిరణ్, తెలంగాణ ప్రతినిధులు, సాహితీవేత్తలు, కళాకారులు, విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, యువత తదితరులు పాల్గొన్నారు. ఈ పురస్కారాన్ని "దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు అంకితం చేస్తున్నానని డా. పెరుక రాజు తెలిపారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి భక్తులు ముందుకు రావాలి

**చందుర్తి / ప్రభాతవార్త** చందుర్తి మండలం లింగంపేట అటవీ ప్రాంతంలో వెలసిన వీరగిరి విజయలక్ష్మి నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి భక్తులు సహకరించాలని సర్పంచ్ నరేష్ అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని వీరంగడ్డ అటవీ ప్రాంతంలో స్వయంభుగా వెలసిన ఆలయ నిర్మాణం కోసం భక్తులు సహకరించాలని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం వీరుని గడ్డ అటవీ ప్రాంతంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వయంభుగా వెలిశా రన్నారు. ఆలయ నిర్మాణం చేపట్టాలని భక్తులు కోరుతున్నారని, ఆలయ నిర్మాణం భారీ వ్యయంతో కూడిదని, నిర్మాణానికి దాతలు ధన, వస్తు రూపంలో సహకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లయ్య, నాయకులు సుంకి సత్తయ్య, గాజుల లక్ష్మణ్, శ్రీరాములు, శ్రీను, శ్రీధర్, రాజు, రాజేశ్వరి, లత, జమున వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆరోపణలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలి

రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్ యాదవ్

మంథని ప్రభాతవార్త :

తనపై ఆరోపణలు చేసే ముందు రచ్చపల్లి మాజీ సర్పంచ్ జనగామ నర్సింగరావు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రచ్చపల్లి మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ జనగామ నర్సింగరావు తనపై తప్పుడు ఆరోపణలు చేశాడని అన్నారు . తాను గతంలో పాలు అమ్మిన మాట నిజమేనని ఆ తర్వాత ఎల్ఐసి ఏజెంట్ గా మారి ఎక్కువ పాలసీలు చేసి ఇప్పుడు సంవత్సరానికి దాదాపు 12 లక్షలకు పైగా కమిషన్ రూపంలో తీసుకుంటున్నానని, తర్వాత వ్యాపారాలు నిర్వహిస్తూ ఎక్కువ మొత్తంలో సంపాదిస్తున్నానని అంతేకానీ పైరవిలు చేసి కమిషన్లతో కక్కుర్తి పడటం లేదన్నారు. తాను సంపాదించిన మొత్తం నుండే భూములు పొలాలు కొనడం జరుగుతుందన్నారు. మరి నీవు ఎలాంటి వ్యవసాయాలు, వ్యాపారాలు చేయడం లేదు కథ మరి నువ్వు మంథనిలో కరీంనగర్ లో హైదరాబాదులో భూములు కొని ఇండ్లు ఎలా కడుతున్నావు..ఏ బ్రోకరిజం చేస్తున్నావో సమాధానం చెప్పాలన్నారు. నేను సంపాదించిన ప్రతి దానికి ఆధారాలు ఉన్నాయని కావాలంటే నా అకౌంట్ నెంబర్లను సైతం అందజేస్తానన్నారు. మా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కరెంటు వాడుకోవడం లేదా అని ప్రశ్నించావని నేను ఇప్పటివరకు ఉచిత కరెంటు వాడుకోవడం లేదని దానికి సంబంధించిన రుజువులను చూపిస్తున్నానన్నారు. అప్పటి ముత్తారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇంట్లో మీ నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గంజాయి ప్యాకెట్లు పెట్టమని చెప్పడం నిజం కాదా అని



ప్రశ్నించారు. ఇప్పుడు కాదు ఎప్పటికీ నేను మీ నాయకుని గంజాయి బాబు అనే పిలుస్తానని పేర్కొన్నారు. నీవు కాంగ్రెస్ పార్టీలో ఉండి మీ సారు అప్పుడు ఎమ్మెల్యేగా ఉండి కూడా నీవు మా నాయకుడు పుట్ట మధు దగ్గరికి వచ్చి పనులు చేయించుకుంది నిజం కాదా అని ప్రశ్నించి రుజువులు చూపించారు. నీవు మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబుల మెప్పుకోసం నన్ను విమర్శించడం మానుకోవాలని హెచ్చరించాడు. జనగామ నర్సింగరావు ఊరికి మంచి చేసే నాయకుడు అయితే ప్రజలు ఆదరించే వారని కానీ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నీవు ఎంత ఖర్చు పెట్టినా మీ నాయకుడు ఎంత పంపిన నిన్ను ప్రజలు తిరస్కరించడం నిజం కాదా అన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని బాధ్యతగా వ్యవహరించమని సూచించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, సర్పంచ్ కరెంగుల సుధాకర్,నాయకులు కనవేన కొమురయ్య, జంజర్ల శేఖర్ మంథని లక్ష్మణ్, పుప్పాల తిరుపతి, వేల్పుల గట్టయ్య, కాయితి సమ్మయ్య, గుర్రం సదానందం, పోలు కనకరాజు, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, పిల్లి సత్తయ్య, వాంకుడోతు తిరుపతి, వాంకుడోతు శ్రీకాంత్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధి కూలీల సేవలు అభినందనీయం

ఒడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత రెడ్డి

కూలీలకు ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధి కూలీల సేవలు అభినందనీయం అని ఒడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత రెడ్డి కొనియాడారు. శనివారం ముత్తారం మండలం ఒడేడు గ్రామంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న 100 రోజుల కూలీలకు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత రెడ్డి, ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఒడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత రెడ్డి మాట్లాడుతూ మండుటెండల్లో పనిచేసే కూలీలకు ఉపశమనం కలిగించే చిన్న ప్రయత్నంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. కూలీలు ఎండల పట్ల జాగ్రత్తగా ఉండాలని,



ఆరోగ్య విషయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రమజీవుల ఆరోగ్యం, సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామస్తుల సంక్షేమం కోసం పంచాయతీ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పోతిపెద్ది కిషన్ రెడ్డి, వార్డ్ సభ్యులు మొగిలి లక్ష్మీ, ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్, కరోబార్ అక్కపాక ప్రభాకర్ పాల్గొన్నారు.

# బొక్కలవాగు పరిశుభ్రం కోసం చర్యలు

-మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



మంథని బొక్కల వాగు పరిశుభ్రత కోసం మున్సిపల్ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. శనివారం అయిన వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డితో కలిసి బొక్కల వాగు కట్టను పరిశీలించారు. వాగు కట్ట పైన ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చెట్లను పెట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా బొక్కల బాబు కట్టను సుందరి కరం చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంచే విధంగా చూస్తామన్నారు. బొక్కల వాగు పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన తేలుతుందని వీటిని త్వరలోనే శుభ్రం చేయి డ్రైవర్ శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ వేముల లక్ష్మీ సమ్మయ్యతో పాటు స్థానికులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఒడేడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న 100 రోజుల కూలీలకు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత రెడ్డి మరియు ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రమజీవుల ఆరోగ్యం, సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మండుటెండల్లో పనిచేసే కూలీలకు ఉపశమనం కలిగించే చిన్న ప్రయత్నంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధి కూలీల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోతిపెద్ది కిషన్ రెడ్డి గారు, వార్డ్ సభ్యులు మొగిలి లక్షీ ్మ , ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్, కరోబర్ అక్కపాక ప్రభాకర్ పాల్గొనడం జరిగింది

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కౌన్సిలర్

**మంథని ప్రభాతవార్త:**మంథని మున్సిపల్ పరిధి లోని బోయిన్ పేట్ కల్లు మండువ నుండి నాగులమ్మ గుడి వరకు నూతన రోడ్డు పనులను శనివారం స్థానిక కౌన్సిలర్ పోతరవేణి శ్రీలత క్రాంతి ప్రారంభించారు.ఈ రోడ్డు నిర్మాణానికి సహకరించిన మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహెందేర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మనోహర్ లకు బోయిన్ పేట్ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



మంథని వార్త



## శ్రీ ఆదివారహ స్వామి సన్నిధిలో అన్నదానం

రామగిరి ప్రభాతవార్త:



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరహాస్వామి క్షేత్రంలో పెద్ద పల్లి ట్రాఫిక్ ఎస్ఐ సహదేవ్ సింగ్ అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా స్వామి వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారి వద్ద అభిషేకం నిర్వహించారు. అనంతరం ఎస్ఐ సహదేవ్ తో పాటు కుటుంబ సభ్యులను ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, బొజ్జ సతీష్, భూస శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, లు స్వామివారి ప్రతిమను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోల్ దాసరి సది, చింతపండు మధు, ఎలా బోయిన రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మరణించినా జీవించేలా సమాజ హితం కోసం శరీర దానం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మరణం తర్వాత కూడా మరో నలుగురి ప్రాణాలను నిలబెట్టేందుకు,వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా తమ శరీరాలను దానం చేసేందుకు ఇద్దరు మానవతావాదులు ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని అధ్యక్షులు మేడగోని వెంకటేష్ గౌడ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం మరణానంతర శరీర దాన పత్రాలపై సంతకం చేశారు. సమాజ శ్రేయస్సు కోరి ఆయన తీసుకున్న ఈ నిర్ణయం అందరికీ స్పూర్తిదాయకంగా నిలిచింది.ఆయనతో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో బోడకుంటి జ్యోతి సైతం స్పందించి, తన మరణానంతర శరీర దాన పత్రాలపై సంతకం చేసి తన ఉదారతను చాటుకున్నారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా,సమాజానికి ఉపయోగపడేలా ఇలాంటి మహోన్నత నిర్ణయం తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు వెల్ది ఆనంతరాములు మాట్లాడుతూ.. సమాజంలో అవయవ దానం,శరీర దానం పట్ల ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరణించిన తర్వాత మట్టిలో కలిసిపోయే దేహాన్ని,వైద్య పరిశోధనల కోసం దానం చేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు.సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత మాట్లాడుతూ.. మహిళలు కూడా ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాల్లో ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ చైతన్యవంతమైన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి,లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్,లయన్స్ క్లబ్ విజన్ కేర్ అధ్యక్షులు బుద్దార్తి సతీష్ కుమార్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడగోని రాజమొగిలి గౌడ్,కార్యదర్శి నల్లవల్లి శంకర్,శరీర దాతలు మేడగోని వెంకటేష్ గౌడ్, బోడకుంటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు.

# అమలుకు నోచుకోని ఆర్టీఐ చట్టం

### చట్టాలను, మానవ హక్కులను ఉల్లంఘించిన పోలీసులు

### విధులు, ఉద్యోగ బాధ్యతలు దుర్వినియోగం

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బుగ్గారం పోలీస్ స్టేషన్ లో సిసి సెమెరాల పుటేజీలు మాయం అయ్యాయి. ఇక్కడ సమాచార హక్కు చట్టం అస్సలే అమలు కావడం లేదు. తెలంగాణ రాష్ట్ర సమాచార చీఫ్ కమీషన్ ఆదేశాలు కూడా భే ఖాతర్ చేస్తున్నారు. కమీషన్ ల ఆదేశాలు, ఉన్నతాధికారుల ఉత్తర్వులు ఏవీ కూడా బుగ్గారం పోలీస్ స్టేషన్ లో పనిచేయవు. చట్టాలను, మానవ హక్కులను కూడా ఇక్కడి పోలీసులు ఉల్లంఘిస్తున్నారు. అవినీతికి, ఇతర వ్యసనాలకు బానిసలై అత్యంత విలువైన పోలీస్ అధికారుల విధులను, ఉద్యోగ బాధ్యతలను కూడా దుర్వినియోగం చేస్తున్నారు. ఇక్కడ పని చేసే అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటారు. అసలైన కేసులను ప్రక్కన పారేస్తుంటారు. తప్పుడు కేసులు బనాయిస్తుంటారు. "ఏ చెట్టు నీడకు ఆ గొడుగు" అన్నట్లు ఎప్పటికప్పుడు ఆయా అధికార పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకే, ఊసర వెల్లుల్లా పార్టీలు మారే రాజకీయ నాయకులకే ఊడిగం చేస్తుంటారు. దోపిడీ దారులకు, అవినీతి




పరులకు, తెర వెనుక ఉండే అదృశ్య శక్తులకే వత్తాసు పలుకుతూ బానిసలుగా పని చేస్తుంటారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అందుకు నిదర్శనంగా ఒక సీనియర్ జర్నలిస్ట్ గా పని చేస్తున్న చుక్క గంగారెడ్డికి గత నాలుగేండ్లుగా బుగ్గారం పోలీస్ స్టేషన్ లో ఎదురైన సమస్యల తోరణాలేనని చెప్పక తప్పదు. సమాజం కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి కృషి చేస్తున్న "నాలుగో పిల్లర్ గా చెప్పబడే ఒక జర్నలిస్ట్ కే" ఇంతటి ఘోరమైన అన్యాయం జరిగితే ఇక "సామాన్య ప్రజల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో" చెప్పకనే చెబుతోంది.

## ఆలయ ప్రతిష్ఠకు మాజీ మంత్రి కొప్పులకి ఆహ్వానం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ కాలభైరవ సహిత అష్టభుజ దుర్గాదేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాలభైరవ సహిత అష్టభుజ దుర్గాదేవి ఆలయంలో ఈ నెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిష్ట ఉత్సవాలకు హాజరు కావాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో దేవాదాయశాఖ కమిషనర్ పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు శనివారం దర్శించుకొని పూజలు నిర్వహించారు. దేవాలయంలోకి ఆయన రాగానే అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి శేషవస్త్రాన్ని అందించారు. దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని అందించారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన

ధర్మపురి, ప్రభాతవార్త.

మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం శివుడికి మహాలింగార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారికి రుద్ర నమకం చమకం, మన్య సూక్తం, లక్ష్మీ సూక్తంతో పూజలు నిర్వహించి, మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని శివుడిని దర్శించుకున్నారు.



## కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్ని జిల్లా అధ్యక్షురాలిగా గొర్రె లస్మక్క, కోశాధికారిగా బొగ్గుల జమున ఏకగ్రీవం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



ప్రగతిశీల కేజీబీవీ బోధనేతర సిబ్బంది మరియు కార్మిక సంఘం(టీయూసీఐ) అనుసంధానం రిజిస్ట్రేషన్ నంబర్( 158/18) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎల్ పద్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ వ్యవస్థాపకులు జిల్లా గొర్రెలస్మక్క, జిల్లా కార్యదర్శి బొగ్గుల జమున విషయం నూతన కమిటీ ఏర్పాటు గురించి జగిత్యాల జిల్లా కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఎజెండా శనివారం రోజున నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. జనరల్ బాడీ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా గొర్రె లస్మక్క, కోశాధికారి బొగ్గుల జమున, ఉపాధ్యక్షులుగా స్వరూప హజ్మీరా, సహాయ కార్యదర్శులుగా ఉయ్యాల కావ్య గాండ్ల మమత కళావతి పద్మ లక్ష్మి రాధ సలహాదారులుగా ఉమామహేశ్వర్ జిల్లా కమిటీ పాలవర్గ సభ్యులు చెవుల మధ్య స్వప్న చెల్లపల్లి లావణ్య ఆడపురవ్వ శ్రీలత లక్ష్మి లావణ్య హేమలత వీరదరినీ నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ప్రగతిశీల కేజీబీవీ బోధనేతర సిబ్బంది మరియు కార్మిక సంఘం (టీయూసీఐ) అనుసంధానం రిజిస్ట్రేషన్ నంబర్( 158/18) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎల్ పద్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ వ్యవస్థాపకులు జిల్లా గొర్రెలస్మక్క జిల్లా కార్యదర్శి బొగ్గుల జమున విషయం నూతన కమిటీ ఏర్పాటు గురించి జగిత్యాల జిల్లా కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఎజెండా శనివారం రోజున నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది జనరల్ బాడీ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా గొర్రె లస్మక్క కోశాధికారి బొగ్గుల జమున ఉపాధ్యక్షులుగా స్వరూప హజ్మీరా సహాయ కార్యదర్శులుగా ఉయ్యాల కావ్య గాండ్ల మమత కళావతి పద్మ లక్ష్మి రాధ సలహాదారులుగా ఉమామహేశ్వర్ జిల్లా కమిటీ పాలవర్గ సభ్యులు చెవుల మధ్య స్వప్న చెల్లపల్లి లావణ్య ఆడపురవ్వ శ్రీలత లక్ష్మి లావణ్య హేమలత వీరదరినీ నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శని వారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కేసులో దర్యాప్తులో నాణ్యతతో పాటు వే గంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశం చారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని సి ఐ రాం నర్సింహారెడ్డి తోపాటు ఎస్సైలు, సిబ్బందిని ఆదేశించారు.

# ధర్మపురి వార్త

## ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బత్తుల ప్రదీప్ నియామకం

పెగడపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన పెగడపల్లి గ్రామ ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్‌ను నియమించారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పుల మహేష్ నియామక పత్రాన్ని అందజేశారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం బత్తుల ప్రదీప్ చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి ఎంపిక చేసినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా డా. బత్తుల ప్రదీప్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, సంఘం బలోపేతానికి తన వంతు సేవలు అందిస్తానని పేర్కొన్నారు. ప్రదీప్‌కు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి లభించడంతో పెగడపల్లి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు

గొల్లపల్లి, ప్రభాతవార్త ;



గొల్లపల్లి మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు 2026 విద్యా సంవత్సరానికి నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ కళాశాలలో ప్రవేశానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుంకరి రవి తెలిపారు. ఎంపికైన విద్యార్థుల్లో చీర్ల వైష్ణవి, బండారి కీర్తి, రంగు రసజ్ఞ, బరిగెల అద్వైత, శ్యామల పవన్ తేజ, పోలగాని షణ్ముఖప్రియ, బంక శ్రీజ, మారం అక్షిత ఉన్నారు. ఇంటిగ్రేటెడ్ ఇంటర్ మరియు ఇంజనీరింగ్ విద్యను అందించే బాసర ఐఐఐటీ కళాశాలలో ప్రవేశానికి విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది బాసర ట్రిపుల్ ఐటీలో మరిన్ని సీట్లు సాధించేలా కృషి చేస్తామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## 11 కేవి వాణి నగర్ ఫీడర్ పై విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..** జగిత్యాల పట్టణం లోని వాణి నగర్ 11 కెవి ఫీడర్ పైన చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు విద్యుత్ సరఫరా ఆదివారం ఉదయం 8:00 నుండి 10:00 వరకు జగిత్యాల టౌన్3 సెక్షన్ పరిధిలోని వాణి నగర్, బీట్ చౌరస్తా, నటరాజ్ చౌరస్తా, తులసి నగర్, గీత విద్యాలయం, లాల్ గార్డెన్ ఏరియాలో విద్యుత్ నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ, డివిజనల్ ఇంజనీర్ గంగారాం తెలిపారు .

# హుజూరాబాద్ అభివృద్ధికి బిఆర్ఎస్ రూపాయి ఇవ్వలేదు

- ఉప ఎన్నిక తర్వాత కౌశిక్ రెడ్డి తట్టెడు మట్టి కూడా తీయలేదు..!
- రైతులపై బిఆర్ఎస్ నేతలవి మొసలి కన్నీళ్లే
- కాంగ్రెస్ అడ్డాగా మారిన హుజూరాబాద్ నియోజకవర్గం
- వొడితల ప్రణవ్ సంచలన వ్యాఖ్యలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:





బై ఎలక్షన్ తర్వాత హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిచ్చి లేచినట్లు ప్రవర్తిస్తున్నాడే తప్ప, నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదని విమర్శించారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రతాప సాయి గార్డెన్‌లో బిఎల్ఏలకు అవగాహన సదస్సు వొడితల ప్రణవ్ అధ్యక్షతన అత్యంత ముఖ్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సదస్సులో ముఖ్య నేతలు మాట్లాడుతూ... బిఎల్ఏలు క్షేత్రస్థాయిలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఓటరు నమోదు జాబితా నుండి పేర్ల తొలగింపు, కొత్త పేర్ల జతచేర్చే క్రమంలో కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.

### ఇకపై హుజూరాబాద్ కాంగ్రెస్ అడ్డా...!

హుజూరాబాద్ నియోజకవర్గం ఇకపై కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ప్రణవ్ ధీమా వ్యక్తం చేశారు. హుజురాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడమే దీనికి నిదర్శనం అని, సర్పంచుల స్థానాల్లో మొదటి స్థానం, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ మనమే ముందంజలో ఉన్నాం అని, ఇకపై హుజురాబాద్‌లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. రైతుల విషయంలో బిఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. జమ్మికుంట మార్కెట్‌లో సుమారు లక్ష క్వింటాళ్లకు పైగా మక్కలను కాంగ్రెస్ ప్రభుత్వమే కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఏం పని చేశాడో, ఎన్ని నిధులు తెచ్చాడో చెప్పే దమ్ము ఉందా...? అని వొడితల ప్రణవ్ ప్రశ్నించారు. ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రొసీడింగ్స్ కూడా పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఉప ఎన్నిక తర్వాత రెండున్నర ఏళ్లు వారి ప్రభుత్వమే అధికారంలో ఉన్నా నిధులు మంజూరు చేయించుకోలేకపోయారని, ఎమ్మెల్సీగా, విప్ గా, ఎమ్మెల్యేగా హుజురాబాద్ అభివృద్ధికి కౌశిక్ రెడ్డి తట్టెడు మట్టి కూడా తీయలేదని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ పాలనలో నీళ్లు మాయం, నిధులు మాయం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పదేళ్లలో చేయని రుణమాఫీని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చేసి చూపించిందన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని, కేవలం రాజకీయాల కోసమే దళిత సోదరులను వాడుకుని, దళితబంధు నిధులను పూర్తిస్థాయిలో ఇవ్వకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు.

### హరీష్ రావు..... ఆనాడు ప్రత్యేక ప్యాకేజీ ఎందుకు ఇవ్వలేదు...?

బిఆర్ఎస్ అధికారంలో ఉండి, హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో హుజురాబాద్‌కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని ప్రణవ్ నిలదీశారు. ఉప ఎన్నికల సమయంలో స్వయంగా హరీష్ రావు ఇచ్చిన ప్రొసీడింగ్స్ కూడా వెనక్కి మళ్లాయని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి చేయని ప్రగతిని, ఇప్పుడు గెలిపిస్తే చేస్తామని ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని హరీష్ రావుకు హితవు పలికారు. కౌశిక్ రెడ్డి మాయలో పడి హరీష్ రావు కూడా అబద్ధాలు మాట్లాడుతున్నారని, హుజురాబాద్ ప్రజలు చైతన్యవంతులని, అన్ని గమనిస్తున్నారని హెచ్చరించారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, వైస్ చైర్‌పర్సన్ అంజలి, స్థానిక కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, దేవాలయ కమిటీ చైర్మన్లు, అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మైనారిటీ నాయకులు, సేవాదళ్, బ్లాక్ కాంగ్రెస్, అనుబంధ సంఘాలు, యువజన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇంచార్జీలు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌ను ప్రారంభానికి సిద్ధం చేయండి

- యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తి కావాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్ , ప్రభాతవార్త:



కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, రోడ్లుభవనాల శాఖ అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులు పూర్తవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని హెలిప్యాడ్ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఉండే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రోటోకాల్ ఏర్పాట్లు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నరసింహాచారి, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం మంచిర్యాల జిల్లాలో పర్యటన కోసం వెళ్తుండగా ధర్మపురి మండలం రాయపట్నం వద్ద రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణతో కలిసి స్వాగతం పలికారు. భట్టి విక్రమార్క రాకకు ముందుగానే కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో రాయపట్నం వద్దకు చేరుకున్నారు. ఆయన రాగానే మంత్రి లక్ష్మణ్ కుమార్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

## ఎస్పీపై కేంద్ర మంత్రి మండిపాటు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన మంత్రి 12 సంవత్సరాల పాలనను పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో మన బడి ..మన బాధ్యత కార్యక్రమంకు బండి సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాక పోవడంతో బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. ఎస్పీ ఎందుకు రాలేదు...నేను ఏమైనా కార్యకర్తను అనుకుంటుండా బీజేపీ అంటే ఆయనకు ఎందుకంత కోపం అన్నారు. బీఆర్ఎస్ అంటే ప్రేమ ఉంటే అందులో చేరమని చెప్పండి. కేటీఆర్ అంటే ఇష్టమైతే ఆయన వెంటే తిరగమని అంటూ అక్కడే ఉన్న సిరిసిల్ల డీఎస్పీకి సూచించారు.

## బావుపేట రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నా పట్టించుకోకపోతే ఎలా..?

**-శాశ్వత పరిష్కారం చూపండి**

**-కలెక్టర్ కు ఫోన్ చేసిన కేంద్ర సహాయ మంత్రి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కొత్తపల్లి మండలంలోని బావుపేట వద్ద రోడ్డుపై చిన్నపాటి వర్షం వస్తే నీళ్లు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంత్రుప్తి వ్యక్తం చేశారు. శనివారం కరీంనగర్ నుండి సిరిసిల్ల వెళుతుండగా బావుపేట వద్ద రోడ్డుపై నీళ్లు నిలిచి సిరిసిల్ల నుండి కరీంనగర్ వరకు రాకపోకలకు, వాహనదారులకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతున్న విషయాన్ని బండి సంజయ్ గమనించారు. స్వయంగా వాహనం దిగి నీళ్లు నిలిచిన చోటకు వెళ్లి, స్థానికులతో మాట్లాడారు. గతంలోనూ ఇలాంటి పరిస్థితిని చూశానని, ఆనాడు అధికారులకు చెప్పినా తగిన చర్యలు తీసుకోకపోవడంపట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలు కావడంతో నిరంతరం ఈ సమస్య ఏర్పడుతుందని, స్కూళ్లు స్టార్ట్ అయితే ఆటోలు, బైక్ లకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతుందని స్థానికులు చెప్పడంతో .. వెంటనే బండి సంజయ్ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేశారు. తక్షణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, తాత్కాలికంగా నీళ్లు నిలవకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే అధికారులను పంపించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు బావూపేట చేరుకుని రోడ్డుపై నిలిచిన నీటిని మళ్లిస్తూ వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులు ప్రారంభించారు.

# మాలికంత శంకర్ మృతి తీరని లోటు

## బడే నాగజ్యోతి.

మంగపేట మే13, ప్రభాతవార్త.

గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు, మంగపేట మండల సీనియర్ నాయకులు మాలికంత శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తీవ్ర భావోద్వేగానికి లోనై కన్నీటి పర్యంతమైన, మాజీ జడ్పీ చైర్మన్ బీ ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి జగదీష్ మంగపేట మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, మంగపేట మండల సీనియర్ నాయకులు మాలికంత శంకర్ గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజక వర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి శుక్రవారం హుటాహుటిన ఏటూరునాగారం హాస్పిటల్ లో మార్చురి రూమ్ లో ఉన్న మృతి దేహాన్ని సందర్శించి భావోద్వేగానికి, అలాగే శనివారం స్వగృహమైన రాజుపేటలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ బడే నాగజ్యోతిజగదీష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శంకర్ అకాల మరణం పార్టీకి, ఉద్యమ శక్తులకు తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద



సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. భావ పూర్వక శ్రద్ధాంజలి ఈ కార్యక్రమంలో మంగపేట మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల మాజీ ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, పార్టీ సీనియర్ నాయకులు, కర్రీ శ్యాంబాబు, చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు, హుసేన్, పంజాల సత్యం,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, చదలవాడ సాంబశివ రావు, రొడ్డ సుదర్శన్, సాంబులు, యూత్ నాయకులు, గుండారావు రమేష్, పిల్లమర్రి వేణు, గౌని రమేష్ గౌడ్,మంచాల నాగేందర్, సుధీర్, నాగ, సోషల్ మీడియా వారియర్స్, బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# 2023 నాటి పరిస్థితి మళ్లీ రావద్దు

## నిర్లక్ష్యం వద్దు..!

## పసర ఎస్సై తాజుద్దీన్ ఘాటు హెచ్చరిక




**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో "గత 2023 సంవత్సరం, జూలై 27న జరిగిన దారుణం మళ్లీ పునరావృతం కావద్దంటే ప్రజలు కళ్ల తెరవండి. నిర్లక్ష్యంగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం" అని పసర ఎస్సై తాజుద్దీన్ ఘాటుగా హెచ్చరించారు. వర్షాకాలం నేపథ్యంలో మండలంలోని ముంపు ప్రాంతాల ప్రజలకు ఆయన తీవ్రంగా హెచ్చరికలు జారీ చేశారు.

**"ఆ ప్రాంతాల ప్రజలూ.. తస్మాత్ జాగ్రత్త!"**

మండల కేంద్రంలోని దయ్యాలవాగు, పసర పరిధిలోని అభ్యుదయ కాలనీ, ఎస్సీ కాలనీ, ప్రాజెక్ట్ నగర్ ప్రజలు ఈసారి ఏమాత్రం అశ్రద్ధ చేయ వద్దని ఎస్సై హెచ్చరించారు. "2023లో ఈ కాలనీలన్నీ నీట మునిగి ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అది మర్చిపోయారా? మళ్లీ అలాంటి పరిస్థితి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.ఏ రాత్రి సమయంలో ఎప్పుడు వర్షాలు కురుస్తాయో,అర్థం కాని పరిస్థితిలో ఉంది. కావున మండల వంపు ఉన్న ప్రాంత ప్రజలు ముందే మేల్కొనండి" అని ఆయన అన్నారు.ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ,"అనవసరంగా రోడ్డెక్కితే చర్యలు తప్పవని, వర్షం ఉధృతంగా ఉన్నప్పుడు బయట తిరగవద్దని,"వాగుల ఉధృతికి, వాగు దాటాలని చూస్తే, మండలంలో ప్రాణాలు పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. నీటి ప్రవాహం చూసి ధైర్యం చేయవద్దని, చెట్ల కింద ఉండొద్దని పిడుగులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయని, మెరుపులు మెరిసే క్రమంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని, భారీ గాలులకు విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగిన సమయంలో విద్యుత్ తీగలను ముట్టుకోకూడదని, తీగలకు దూరం ఉండాలని మరీ మరీ అన్నారు .అలాగే పిల్లల్ని వదిలేస్తే మీదే బాధ్యత, వాగుల వద్దకు పిల్లలను పంపితే తల్లిదండ్రులదే బాధ్యత."ఇది ఆటలు ఆడుకునే సమయం కాదు. 2023 జూలై 27న ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోండి. నీళ్లు ఇళ్లలోకి వచ్చి ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న రోజులవి. మళ్లీ అలా జరగొద్దంటే మా మాట వినండి. ఏదైనా డేంజర్ అనిపిస్తే ఒక్క నిమిషం ఆలస్యం చేయకుండా వెంటనే మాకు సమాచారం అందించాలి.నిర్లక్ష్యం చేస్తే నష్టపోయేది మీరే" అని ఎస్సై తాజుద్దీన్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**అత్యవసరం అయితే వెంటనే కాల్ చేయండి:**

డయల్ 100,ట్రాన్స్ కంట్రోల్ రూమ్ 87126 20900,వరద హెల్ప్‌లైన్..: 93910 00060,డిజాస్టర్ మేనేజ్‌మెంట్,1070 కాల్ చేయాలని అన్నారు.మీ భద్రత మా బాధ్యత. కానీ మీ సహకారం లేకపోతే మేమేం చేయలేం. జాగ్రత్తగా ఉండండి… సురక్షితంగా ఉండండి" అని ఎస్సై పేర్కొన్నారు.

# కోరెం అరుణ్ కుమార్‌కి ఘన నివాళులు

మంగపేట మే13, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని అబ్బాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ కోరెం అంజమ్మ నారాయణ కుమారుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మేనల్లుడు కోరెం అరుణ్ కుమార్ దశదినకర్మల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచన మేరకు జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై దివంగత అరుణ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మాజీ సర్పంచ్ కోరెం అంజమ్మ నారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. అరుణ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కష్టకాలంలో కాంగ్రెస్ కుటుంబం ఎప్పుడూ తోడుగా ఉంటుందని అని భరోసా ఇచ్చారు. కోరెం అరుణ్ కుమార్ అకాల మరణం బాధాకరం. యువకుడిని కోల్పోవడం కుటుంబానికే కాదు గ్రామానికి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి.



కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. మాజీ సర్పంచ్ అంజమ్మ నారాయణ మన పార్టీకి సేవ చేసిన నాయకులు. వారి కుమారుడు అరుణ్ కుమార్ మరణం జీర్ణించుకోలేనిది. కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. దేవుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలి కోరారు. కోరెం అరుణ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ, బ్లాక్ కాంగ్రెస్, మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రక్తదానంతో మరొకరికి పునర్జన్మ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

రక్త దానం చేస్తే మరొకరికి పునర్జన్మ ఇచ్చిన వారమవుతామని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గొంటాల సుహాసిని అన్నారు. శనివారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని రక్తదాన శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఇబ్బంది పడతామని అపోహలు చాలా మందిలో ఉన్నాయని, అవి కేవలం అపోహలు మాత్రమే అన్నారు. రక్తదానం వల్ల ఎలాంటి నష్టం ఉండదని తిరిగి మన శరీరంలో రక్తం తయారవుతుందని అన్నారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోయల్కార్ భారతి ఆర్ఎంఓ డాక్టర్ ప్రసాద్ రావు, ఐసిటిసి కౌన్సిలర్ సుజాత, ప్రదీప్, నిర్మల, కుడికాల శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.




# హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం

## -- పరిసరాలను శుభ్రం చేసిన బీజేపీ నాయకులు



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య నేతృత్వంలో శనివారం ఈ సామాజిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని, పాఠశాల మైదానాన్ని, తరగతి గదుల పరిసరాలను పూర్తిగా శుభ్రం చేసి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ కేవలం ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా, ప్రజలందరి భాగస్వామ్యంతో ఒక గొప్ప ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందిందని కొనియాడారు. అదే సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈ స్వచ్ఛ పాఠశాల ప్రోగ్రాంను ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టామని ఆయన వివరించారు. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని, మహాత్మా గాంధీ కన్న స్వచ్ఛ భారత కలలను ప్రధాని మోదీ నిజం చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో మార్పు అనేది మన ఇల్లు, పిల్లలు చదువుకునే పాఠశాలల నుంచే ప్రారంభం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సామాజిక సేవా కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, పట్టణ మాజీ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, పట్టణ కౌన్సిలర్లు వంజాల మనోజ్, కొలుగూరి సుమలత, పడారి సుమన్, సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, మరియు ప్రముఖ నాయకులు యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, అంకటి వాసు, యాళ్ల సంజీవ రెడ్డి, బొరగాల సారయ్య, క్యాస వెంకటేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గండి రంజిత్ కుమార్ గౌడ్‌కు నంది పురస్కారం..

జమ్మికుంట /హుజురాబాద్,



**ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ మీడియా రంగంలో రాణిస్తున్న హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం కొరపల్లి గ్రామానికి చెందిన గండి రంజిత్ కుమార్ గౌడ్ కు అరుదైన పురస్కారం లభించింది. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన గండి రంజిత్ కుమార్ గౌడ్ కి తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారాన్ని జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో శనివారం వరంగల్ టిఎన్జీవో ఆఫీసులో అందుకున్నారు. మీడియా రంగంలో రెండు దశాబ్దాలుగా పనిచేయడమే కాకుండా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అధికారులకు చేరవేస్తూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ గౌరవ పురస్కారానికి ఎంపిక అయ్యారు. తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించడంతోపాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమిస్తున్న ఉద్యమకారులను చిత్రీకరిస్తూ మీడియా రంగంలో సేవలు అందించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఈ అవార్డుతో తన బాధ్యత మరింతగా పెరిగిందని పేర్కొన్నారు. రంజిత్ కు అవార్డు రావడం పట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్, పట్టణ, మండల ప్రముఖులు అభినందనలు తెలిపారు.